


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 10 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 354 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 11న తెలంగాణ కేబినెట్ సమావేశం

హైదరాబాద్ : ఈ నెల 11వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. మంత్రులతో పాటు అధికారులు కూడా హాజరుకానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.



## నగరాన్ని అన్ని విధాలుగా

# అభివృద్ధి చేస్తా..

**హైదరాబాద్, మార్చి 9 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బైరామల్ గూడలో 194 కోట్లతో నిర్మించిన రెండవ లెవెల్ ఫ్లై ఓవర్ ను ఇవ్వాల (శనివారం) సాయంత్రం రేవంత్ రెడ్డి.. మంత్రులు దూదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు.

మిగతా 2లో..





## ఏపీ ఎన్నికలు.. ఆరు లోక్‌సభ స్థానాల్లో

# బీజేపీ పోటీ..!



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ – జనసేన పార్టీల మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ పొత్తులో బీజేపీ కూడా కలవబోతున్నట్లు సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం చర్చలు జరిపారు. టీడీపీ %--% జనసేన %--% బీజేపీ పొత్తుపై ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.అయితే పొత్తులో భాగంగా బీజేపీ 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. జనసేన 2 స్థానాల్లో బరిలో దిగనున్నట్లు సమాచారం. ఇక మిగిలిన 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో తెలుగు దేశం పోటీ చేయనుంది. ఇక 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన 24 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని ఇప్పటికే పవన్ కల్యాన్, చంద్రబాబు కలిసి ప్రకటించారు. తాజాగా బీజేపీతో పొత్తు కుదిరితే ఆ పార్టీ ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. మిగిలిన 145 స్థానాల్లో టీడీపీనే బరిలో దిగనుంది. అయితే బీజేపీ వైజాగ్, విజయవాడ, అరకు, రాజంపేట్, రాజమండ్రి, తిరుపతి స్థానాలపై దృష్టి పెట్టింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు కైవసం చేసుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో పొత్తులు కుదుర్చుకుంటోంది బీజేపీ.

మిగతా 2లో..

## 12 నుంచి వడ్డీ లేని

# రుణాల పథకం


### ఉప ముఖ్యమంత్రి భట్టి



• 2లో

# అవినీతి టీఎంసీని సాగనంపండి..

### ప్రధాని నరేంద్రమోదీ పిలుపు



సిలిగురి: పశ్చిమబెంగాల్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ ను సాగనంపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అవినీతి టీఎంసీకి ఉద్వాసన పలకడానికి లోక్‌సభ ఎన్నికలే ఆరంభం కావాలని, ఇందుకోసం నార్త్ బెంగాల్‌లోని అన్ని లోక్‌సభ సీట్లలోనూ బీజేపీని గెలిపించాలని కోరారు. సిలిగిరి లో శనివారంనాడు జరిగిన సభలో టీఎంసీ అవినీతిని ఎండగడుతూ ప్రధాని ప్రసంగం సాగింది. రేషన్ సిస్టమ్‌ను కొల్లగొట్టినందుకు తృణమూల్ కాంగ్రెస్ మంత్రులు జైలులో ఉన్నారని, కేంద్ర పంపిన ఎంజీఎన్ఆర్ఈజీఏ ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు నకిలీ జాబ్ కార్డులను టీఎంసీ సృష్టించిందని ఆయన అన్నారు.

ఇండియా' కూటమి ఓ కుట్ర

ఇండియా' కూటమి ఒక కుట్ర అని ప్రధాని ఆరోపించారు. "మేనల్లుడు కోసం (అభిషేక్ బెనర్జీ) టీఎంసీ వాళ్లు, కొడుకు, కుమార్తె (రాహుల్, ప్రియాంక) కోసం కాంగ్రెస్ తపనపడుతున్నాయి. లెఫ్ట్ పార్టీలు మనుగడ కోసం వారితో కలుస్తున్నాయి. వాళ్లకు పిల్లలంటే ఎలాంటి శ్రద్ధ లేదు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించేది మోదీ, బీజేపీ మాత్రమే. అందువల్లే మేమంతా మోదీ పరివారమని దేశంలోని ప్రతి కుటుంబం నినదిస్తోంది. ఎవరికైనా వదలివెళ్లడానికి నా దగ్గర ఎలాంటి బంగ్లా, బ్యాంకు బ్యాలెన్సు లేవు" అని మోదీ అన్నారు.

దేశమంతా చర్చించుకుంటున్న సందేశ్ ఖాలీ..

ఇప్పుడు యవద్దేశం సందేశ్ ఖాలి పేద, గిరిజన, దళిత మహిళ గురించే మాట్లాడుకుంటున్నారని, నార్త్ బెంగాల్ పట్ల టీఎంఏ

మిగతా 2లో..

### రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో

# సినీ నిర్మాత అరెస్ట్



• 2లో

## ఆర్టీసీలో 25కోట్ల మంది

# మహాలక్ష్మిల ప్రయాణం



### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 9 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇప్పటి వరకు పథకంలో భాగంగా 25కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారన్నారు.

మిగతా 2లో..

## కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్

# రాజీనామా



న్యూఢిల్లీ, మార్చి 09: లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ కీలక నిర్ణయం ప్రకటించారు. తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తక్షణమే ఆమోదించారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా, కేంద్ర ఎన్నికల కమిషన్‌లో ఇక మిగిలింది ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలి ఉన్నారు.మార్చి 15వ తేదీన సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేస్తారని వార్తలు వస్తున్న తరుణంలో అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే, గోయెల్ రాజీనామా వల్ల ఎన్నికల నిర్వహణపై ప్రభావం పడొచ్చని విశ్లేషకలు అంచనా వేస్తున్నారు.

## గృహజ్యోతి, మహాలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

# నిరంతర ప్రక్రియ

• 2లో

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



# ఆర్టీసీలో 25కోట్ల మంది మహాలక్ష్మిల ప్రయాణం

ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుందన్నారు.

ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు

ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయన్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

## ఏపీ ఎన్నికలు.. ఆరు లోక్‌సభ స్థానాల్లో

# బీజేపీ పోటీ..!

అమిత్ షాతో సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చంద్రబాబు, పవన్ చర్చించారు. ఈ చర్చల సందర్భంగా ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించినట్లు సమాచారం. త్వరలో జరగబోయే ఎన్డీఏ భేటీకి టీడీపీ హాజరయ్యే అవకాశం ఉంది. ఏపీ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం అవసరమని టీడీపీ భావిస్తోంది. ఏపీ, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# 12 నుంచి వడ్డీ లేని రుణాల పథకం

**హైదరాబాద్, మార్చి 9 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మరో శుభవార్త చెప్పింది. ఈ నెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని (ఇందిరా క్రాంతి పథకం) ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళా సంఘాలకు సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# అవినీతి టీఎంసీని సాగనంపండి..

కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల 'ఇండియా' బ్లాక్ వివక్ష చూపుతోందని అన్నారు. సామాజిక పరమైన చీలకలు తేవడమే కానీ ఈ ప్రాంతాలను అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రధాన మంత్రి ఇటీవల బెంగాల్ పర్యటనలో కూడా సందేశ్ ఖాలి ఘటనను ప్రస్తావించడంతో పాటు బాధిత మహిళలతో మాట్లాడారు. మమతా బెనర్జీ సైతం సందేశ్ ఖాలి నుంచి మహిళలతో తీసిన ర్యాలీకి సారథ్యం వహిస్తూ, మోదీ ఆరోపణలను ఖండించారు. మహిళలకు సురక్షితమైన రాష్ట్రం పశ్చిమబెంగాల్ అని అన్నారు.

## నగరాన్ని అన్ని విధాలుగా

# అభివృద్ధి చేస్తా..

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంటు ఎన్నికల్లో తనను ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఆదరించి 30 వేల పైచిలుకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో మెజార్టీతో గెలిపించినందుకు పార్లమెంటులో ప్రశ్నించేందుకు అవకాశం కలిగిందని అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పిసిసి అధ్యక్షుడిగా ఎంపికయ్యానని తెలంగాణ నలుమూలల ప్రజలు ఆదరించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ అందించి ముఖ్యమంత్రి కావటానికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

నియోజకవర్గంలో తనకు చుట్టాలు సంబంధీకులు స్నేహితులు అత్యధికులు ఉన్నారని నియోజకవర్గానికి వస్తే తనకు శరీరంలో అంత వేడి పెరిగిపోతుందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని, త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపట ఉన్న అన్నిటిని ఒకే గొడుగు కిందకు తెచ్చి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అర్బన్, సబర్బన్, రూరల్ గా క్లస్టర్ గా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

2024 ,2050 వరకు ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఓల్డ్ సిటీలో మెట్రో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్దిసేపట్లోనే కేంద్ర ప్రభుత్వానికి ఎవరో ఫిర్యాదు చేసి అడ్డుకోవాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో మెట్రో నిర్మాణం చేపడతామని తెలిపారు. అభివృద్ధికి సహకరించాలి తప్ప కాళ్లలో కట్టెలు వేయొద్దని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా పెళ్లేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. గత మూడు మాసాలుగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. దాని ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉన్న వారికి ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు 500 రూపాయలకు సిలిండర్ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాచలంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు తెలిపారు.

నాగోల్ నుండి ఎల్బీనగర్ వరకు మెట్రో రైల్ పొడిగించడంతోపాటు, ఎల్బీనగర్ నుండి ఓవైసీ ఆసుపత్రి చంద్రాయన్ గుట్ట మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రోను పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు, మియాపూర్ నుంచి బిహెచ్ఇఎల్ వరకు మెట్రోను పొడగించనున్నట్లు తెలిపారు. హైదరాబాదులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల వెడల్పుతో పాటు మెట్రో రైలు ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు . చంపపేట్ డివిజన్లో ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని స్థానిక కార్పొరేటర్ వంగ మస్తుదన్ రెడ్డి శాలువాతో సన్మానించారు

# గృహజ్యోతి, మహాలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు పథకాలకు ఇప్పటికే సుమారు 80 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని.. పథకం అందని వారు అధైర్యపడొద్దని నిజమైన లబ్ధిదారులందరికీ పథకాలను వర్తింజేస్తామని భరోసా ఇచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ భరోసా సెంటర్ ప్రారంభం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిన ఘటనలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. జరిగిన నష్టంపై రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్‌డీఎస్‌ఏతో విచారణ జరుపుతున్నామని, ప్రస్తుతం అథారిటీ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం ప్రాజెక్టులను బారేజీలను పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి కావాల్సిన సమాచారాన్ని అందించి పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకి వాటిల్లిన నష్టాన్ని నిపుణుల బృందం అంచనా వేస్తున్నారని త్వరలోనే విచారణ అంశాలను వెల్లడిస్తామని తెలిపారు.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 9 (అక్షరం న్యూస్)**

అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు.

దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు , ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.

కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత 3 ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు. అంతేకాదు మొత్తం నెట్‌వర్క్‌ను ఛేధించడానికి ఆయా దేశాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడానికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా అధికారులను సంప్రదించినట్లు పోలీసులు వెల్లడించారు.

జాఫర్‌ను పార్టీ నుంచి తొలగించిన డీఎంకే

సాదిక్ తమిళనాడు లోని అధికార డీఎంకే కి చెందిన వ్యక్తి. భారీ డ్రగ్ రాకెట్‌లో ఆయన కీలక పాత్ర ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో.. డీఎంకే సాదిక్‌పై ఇటీవలే చర్యలు తీసుకుంది. క్రమశిక్షణను ఉల్లంఘించి పార్టీకి చెడ్డపేరు తెచ్చినందుకు గానూ ఆయన్ని విధుల నుంచి తొలగించింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్ఆర్ఐ విభాగం నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

## మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీపై నెలకు రూ. 35 కోట్ల భారం పడనుందని తెలిపారు. 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని మంత్రి స్పష్టం చేశారు.

# వచ్చే గురు లేదా శుక్రవారాల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్.!



వచ్చే గురు లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం జమ్ముకశ్మీర్‌కు వెళ్లనుంది. సోమవారం నుంచి బుధవారం కేంద్ర ఎన్నికల బృందం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది.

బుధవారం జమ్ముకశ్మీర్ పర్యటన ముగియగానే గురు లేదా శుక్రవారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.

ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. దాంతో జమ్ముకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కూడా సాధ్యమో కాదో పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది.

ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతోనే దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. కాబట్టి పార్టీలు, ప్రభుత్వాలు హామీలు ఇవ్వడంగానీ, ప్రాజెక్టులు ప్రారంభించడంగానీ ఈలోపే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాగా జమ్ముకశ్మీర్లో చివరగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత కేంద్రం జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లధఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

అయితే, ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ కుప్పలుతెప్పలుగా దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్ విచారణ జరిపింది. జమ్ముకశ్మీర్‌లో 2024 సెప్టెంబర్‌లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అదేవిధంగా సాధ్యమైనంత త్వరగా జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రానికి సూచించింది.

# సైబర్ నేరాలపై సందేశాత్మక అవగాహన

'హాలో అండి. నా పేరు రాజారాం. నేను హైదరాబాద్‌లో ఉంటున్నాను. ట్రేడింగ్ పేరుతో నా వాట్సాఫ్‌కు మేసేజ్ వచ్చింది. ఆ మేసేజ్‌కు స్పందించిన నేను ముందుగా తక్కువ పెట్టుడి పెట్టాను. రూ.20 వేల లాభం చూపారు. దీంతో నేను వెంటనే స్పందించా ను. ఎక్కువ మొత్తం పెట్టుబడి పెట్టాను.

నాకు డబ్బు అవసరమై.. విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించాను. కాగా ఆ యాప్ నుంచి అప్షన్ తీసేశారు. ఇలా నేను రూ.89 లక్షలు మోసపోయాను. మీరు ఎవరు కూడా వాట్సాఫ్, టెలిగ్రామ్‌లలో వచ్చే ట్రేడింగ్ మేసేజ్‌లకు స్పందించవద్దు.. ట్రేడింగ్ పేరుతో మోసం చేసేందుకు సైబర్‌ఛీటర్స్ సిద్ధంగా ఉన్నారు. అప్రమత్తంగా ఉండాలి' అంటూ ఒక బాధితుడు ప్రజలకు సూచించాడు..

నమ్మించే విధంగా మాటలు..

వాట్సాప్, టెలిగ్రామ్‌లలో సైబర్‌నేరగాళ్లు మేసేజ్‌లు పంపిస్తుంటారు. మరికొందరు గ్రూప్‌లో తయారు చేసి ట్రేడింగ్ అనాలసిస్ట్ అంటూ ఆ గ్రూపుల్లో డిస్కషన్ చేస్తుంటారు. ఆ డిష్కన్లలో సైబర్‌నేరగాళ్ల ముఠానే పాల్గొంటుంది. ప్రశ్నలు అడిగిది వారే.. సమాధానాలు చెప్పేది వాళ్లే. ఆ చర్చల్లో జరిగే సంభాషణలు చూసి అప్పుడప్పుడే అందులో కొత్తగా చేరిన వారు అబ్బా నిజమే కదా అనుకుంటారు. ఎవరో ఒకరు టెంప్ట్ అయి మేం కూడా ట్రేడింగ్ గూర్చి తెలుసుకోవాలని అనుకుంటున్నామంటూ మాటలు కలిపారంటే.. ఇక అంతే. అన్ని విషయాలు చర్చించిన తరువాత తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి కొంత లాభం పంపిస్తారు. లాభం రాగానే.. ఇదంతా నిజమని నమ్మి భారీ మొత్తంలో అందినకాడికీ దోచేస్తారు. ఇదంతా సైబర్‌నేరగాళ్లు ప్రత్యేక యాప్‌లతో నిర్వహిస్తూ అమాయకులను అట్టే నమ్మిస్తారు.

తక్కువ పెట్టుబడికి విత్‌డ్రా ఆప్షన్..

మొదట తక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు విత్‌డ్రా అప్సన్ పనిచేస్తుంది. ఆ తరువాత బాధితుడిని మాటల్లో పెట్టి నెమ్మదిగా ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిస్తూ వెళ్తారు. స్ర్కీన్‌పై లాభాలు భారీగా కన్పిస్తుంటాయి. అయితే అప్పటికే బ్యాకెండ్‌లో విత్‌డ్రా అప్షన్ తొలగిస్తారు. అప్పటికే కొంత మొత్తం పెట్టుబడి పెట్టి ఉండే బాధితులు, ఇంకొంచెం పెడితే ఎక్కువ లాభాలొస్తాయనే యావతో పెట్టుబడి పెడుతూ వెళ్తారు. అనుమానం వచ్చినా మధ్యలో నుంచి బయటకు వెళ్లకుండా.. ఇంకోసారి ప్రయత్నం చేద్దామనుకునే వాళ్లు కొందరు మరింత ముందుకు వెళితే ఆర్థికంగా భారీగా నష్టపోవడం ఖాయం.

బాధితుల నుంచే సందేశాలు..

ప్రతిరోజూ సైబర్ మోసాలపై పదుల సంఖ్యలో బాధితులు సైబర్ ఠాణాల్లో ఫిర్యాదులు చేస్తుంటారు. ఇందులో కొందరు బాధితులు తమ పేరు బయట పడొద్దనుకొని గప్‌చుప్‌గా ఉంటారు. అయితే మరికొందరు మాత్రం నాలాగ.. ఇంకొకరు మోసపోవద్దని భావిస్తుంటారు. ఇలాంటి వారి నుంచే తాము మోసపోయాం.. మీరూ మోసపోవద్దనే సందేశాలు ఇప్పిస్తున్నారు. సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు సైబర్‌క్రైమ్ పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ..
# సీఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్

అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పాతబస్తీ మెట్రో నిర్మాణం ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. బైరామల్‌గూడ ఫ్లై ఓవర్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఎస్ఆర్‌డీపీలో భాగంగా సాగర్ కూడలిలో రూ.148.05కోట్లతో సెకండ్ లెవల్ వంతెన నిర్మించగా ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో సాగర్‌రింగ్‌రోడ్ కూడలిలో ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. బైరామల్‌గూడ జంక్షన్‌లో వంతెనలు అన్నీ అందుబాటులోకి వచ్చాయి. వంతెన ప్రారంభంతో సిగ్నల్ ఫ్రీగా జంక్షన్ మారింది.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల అవసరాలు తీర్చేలు మెట్రో రైలును విస్తరిస్తామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైలు సేవలు అందిస్తామని చెప్పారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోను పొడిగించినట్లు తెలిపారు. రాజేంద్రనగర్‌లో హైకోర్టు నిర్మించి అక్కడి వరకు మెట్రో నిర్మిస్తామన్నారు. రూ.50వేలకోట్లతో మూసీ నదిని ఆధునికీకరించనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ ఔటరింగ్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

శంషాబాద్ విమానాశ్రయం నిర్మించింది కాంగ్రెస్సేనన్నారు. ఓఆర్ఆర్‌లోపలున్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీలో కలుపుతామన్నారు. వైబ్రంట్ తెలంగాణ 2050 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను రూపొందించామన్నారు. భవిష్యత్‌లో నిర్మించే ఆర్ఆర్ఆర్‌తో రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కొందరు పాతబస్తీలో మెట్రో ఆపాలని చూస్తున్నారని.. మెట్రోను ఆపాలని కేంద్రానికి పదేపదే చెబుతున్నారని సీఎం అన్నారు. కేంద్రాన్ని ఉసిగొల్పేవారిని ముందే హెచ్చరిస్తున్నానన్నారు. పాతబస్తీ మెట్రోను ఆపాలని నిన్న ఎవరో ఢిల్లీకి చెప్పారని.. అభివృద్ధి పనులను అడ్డుకునే వారికి నగర బహిష్కరణ విధించాలన్నారు.



# నవ రసాలు ఓలికించిన నాటకం ప్రదర్శనలు...!

**ప్రతి ఏటా ఆలయ పార్కింగ్ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా భక్త జన సముద్రంలో మునిగిపోయిన ఆలయ పార్కింగ్. వేములవాడ కళాకారులచే ప్రదర్శనలు.**











**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ – 09 (అక్షరం న్యూస్):**
తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ హైదరాబాద్.వారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం లో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న శివార్చన కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు శివ సాక్షాత్కారం అను నాటకము వేములవాడ కళాకారులచే ప్రదర్శించబడినది ఇట్టి నాటకము నవరసాలు ఒలికించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఇట్టి నాటకంలో సత్యహరిశ్చంద్రుడు బొడ్డు రాములు. మరియు సావన్ పెల్లి శ్రీనివాస్, నక్షత్రకుడు వారాల దేవయ్య. చంద్రమతి పోలీస్ శ్రీనివాస్.మల్లేశం. శంకరుడు కనపర్తి హనుమాన్లు. కాల కౌశికుడు గరిగంటి చంద్రయ్య. చిలుముల రమేష్.భటులు వేములవాడ దుర్గయ్య గుమ్మడి రాజేశం. లోహితాస్యుడుగా వారాల సాత్విక్ సాయి. మొదలగు వారు నటించారు. మహిళా కళాకారునిలు పడిగల స్వప్న. కోరుట్ల స్వప్న. ఎల్లలత. సిరికొండ సంధ్య చక్కటి కోలాట ప్రదర్శన చేశారు. వీరి నటన కౌశలతకు మెచ్చి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్లా పోశెట్టి.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో గడప గడపకు తీసుకెళ్లాలి.



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చు 9 అక్షరం న్యూస్/**
ఖానాపూర్ మండల పార్టీ ఇన్చార్జి తడుక అశోక్ గౌడ్ఖానాపూర్ మండలం లో ముఖ్య కార్య కర్తల సమావేశం లో అశోక్ గౌడ్ మాట్లాడుతూ గత 10 సంవస్సరల కాలంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను మండలంలోని కార్య కర్తలు గడప గడపకు తీసుకెళ్ళి మహ బాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇచ్చే విధంగా మండల నాయకులు కార్య కర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి జల్లి మధు, బుదిధ ముకేష్,ఎర్ర కల్యాణి ,శ్యామ్,లక్ష్మినారాయణ,పాపయ్యా,వెంకటేష్,మహేందర్,రమేష్,లక్ పతి ,పుల్లయ్య,కుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

### అభినందించిన ట్రినిటీ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ మార్చి 09 అక్షరం న్యూస్**
హైదరాబాదులో క్లాసిక్ గార్డెన్లో మార్చ్ 4 5 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న మల్లేపల్లి మంజునాథ్ని శనివారం రోజున అభినందించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే శిక్షణ నిపుణులు వడ్డేపల్లి సురేష్ బోయపోతు రాము ఆధ్వర్యంలో శిక్షణ పొందిన తమ యొక్క విద్యార్థి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందించదగ్గ విషయమని తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో వారికి నైపుణ్యత పెంపొందడం కొరకు శిక్షణ అందిస్తూ క్రీడలలో రాణించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని రానున్న కాలంలో తమ కళాశాల చదువుతున్న విద్యార్థులు అందరినీ జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా పోటీలకు తయారు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మల్లేపల్లి మంజునాథుని గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేసి ట్రోపీని అందజేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో డైరెక్టర్ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ ఏవో సురేష్ విభాగ అధిపతి పద్మిని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ



**పెద్దపల్లి రూరల్ మార్చి 9 అక్షరం న్యూస్**
గ్రామాల్లో సిసి కెమెరా ల ఏర్పాటు తో నేరాలు నియంత్రించవచ్చని బసంత్ నగర్ ఎస్ ఐ స్వామి అన్నారు. శనివారం పెద్దపల్లి మండలం లోని అందుగుల పల్లి, దేవునిపల్లి, రంగాపూర్, రాఘవ పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనియా సంఘటన లు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అందుగులాపల్లి గ్రామానికి ఎస్ ఐ స్వామి రావడంతో గ్రామ నాయకులు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కారే శ్రీనివాస్ యాదవ్, దొమ్మటి సది, దామా సది, కారే రాజ్ కుమార్, కారే రవి, ఇట్యాల అనిల్, కారే అనిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళను ప్రారంభించి,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన.

### రామగుండం నిరుద్యోగ యువత అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండండి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.











**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:**
డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పూర్తి సహకారంతో గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించగా,ముఖ్య అతిథిగా యువ నాయకులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించారు.

మెగా జాబ్ మేళాను ప్రారంభించి,విచ్చేసిన నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలవేళ ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన మాటలో భాగంగా,నేడు దాదాపుగా 65 కంపెనీలతో దాదాపుగా 5 వేల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని,ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఇంత చక్కని ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ,యువకులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్,నిర్వాహకులు, కమీషనరేట్ పరిధి పోలీస్ సిబ్బంది,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.


## మెగా జాబ్ మేళాలో గాయత్రి విద్యార్థినిలు



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 9 అక్షరం న్యూస్**
పెద్దపల్లి నందన గార్డెన్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో గాయత్రి డిగ్రీ %డ% పీజీ కళాశాల విద్యార్థినిలు ఉద్యోగాలు సాధించారు. హైదరాబాద్ లోని మల్టీ నేషనల్ కంపెనీ అయిన మెడ్ ప్లస్ ఫార్మసీ ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్లో ఐదుగురు విద్యార్థినిలు మద్దెల పరిమళ బిటి బిసి ఫైనల్ ఇయర్,కనుగుల కావ్య బీ జెడ్ సి ఫైనల్ ఇయఫైనల్ ఇయర్,పూదరి రమ్య బీటీ బీసీ ఫైనల్ ఇయర్, నర్ర ప్రత్యూష బిటి బిసి ఫైనలియర్ , కనుకుట్ల శ్రావణి బిటిబిసి ఫైనలియర్ ఉద్యోగం సాధించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ గారు ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ వీరిని అభినందించారు.

## ఆయన కళ్ళు సజీవం... ఖని వ్యాపారి నేత్రదానం..

### పుట్టెడు దుఃఖం లోనూ కుటుంబ సభ్యుల మహోపకారం.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:**
మరణించిన.... ఆయన కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి... మరో ఇద్దరు అంధుల జీవితాలకు వెలుగులు నింపాయి.గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన శ్రీ పాద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కొత్వాల కిషన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దేవీ లక్ష్మీ నరసయ్య, అతహరుద్దీన్, పృథ్వి రాజు లు మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు. దీంతో పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో దేవిలక్ష్మీ నరసయ్య సహకారంతో హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. కిషన్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సదాశాయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, రాష్ట్ర ప్రతినిధులు లింగమూర్తి, భీష్మ చారి, కేఎస్ వాసు, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి రాజమౌళి, కనకయ్య పాల్గొన్నారు.ం

## ఘనంగా బోనాలు.

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మర్చి 9/ అక్షరం న్యూస్ :/**
ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య సమేత దేవాలయంలో శనివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ప్రతిష్టించి గత 10 సంవత్సరాల నుండి ఈ వేడుక నిర్వహిస్తున్నట్ల తెలిపారు.గ్రామ ప్రజలు కోరుకున్న కోరికలు తీర్చే కల్పవల్లిగా ఉంటుంది

అనే నమ్మకంతో ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోనాలు సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎర్ర సముద్రంలో హూతీల ఆట కట్టించిన అమెరికా.. 15 డ్రోన్లు కూల్చివేత



యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు కొంతకాలంగా నౌకలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో వారు మరోసారి ఎర్ర సముద్రంలో రెచ్చిపోగా అమెరికా వారి ఆట కట్టించింది. హూతీలు ప్రయోగించిన 15 డ్రోన్లను యూఎస్, దాని భాగస్వామ్య పక్షాలు కూల్చివేసినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది. ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లోని అమెరికా వాణిజ్య నౌక, యుద్ధ నౌకలపై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించినట్లు ఈ ఘటన అనంతరం హూతీలు ప్రకటించుకున్నారు. ఇజ్రాయెల్‌-హమాస్‌ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ.. నౌకలపై వరుస దాడులు చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌కు వెళ్లే, అక్కడినుంచి వచ్చే నౌకలు, లేదా ఇజ్రాయెల్‌తో సంబంధమున్న నౌకలను తాము లక్ష్యంగా చేసుకుంటున్నట్లు హూతీ రెబల్స్ ప్రకటించారు. గత ఏడాది చివరినుంచి ఈ దాడులు జరుగుతుండగా.. ఇప్పుడు జరిగినది అతి పెద్ద దాడుల్లో ఒకటి అని అధికారులు పేర్కొన్నారు. ఈ దాడి తెల్లవారుజామున జరిగిందని యూఎస్ సెంట్రల్ కమాండ్(%జజుచీజావీ%) వెల్లడించింది. తాము మొత్తం 15 డ్రోన్లను కూల్చివేసినట్లు తెలిపింది.

# కులగణనతో రిజర్వేషన్లపై పరిమితి ఎత్తి వేయొచ్చు: రాహుల్



దిల్లీ: తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీమరోసారి స్పష్టం చేశారు. కులగణనతో పాటు ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ ద్వారా ఇప్పటివరకు ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేయొచ్చన్నారు. పేదల కోసం సరైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడమే కాక విద్య, వైద్యం ఇలా అనేక రంగాల్లో అభివృద్ధికి సహాయపడుతుందని పేర్కొన్నారు. బిహార్‌లో నిర్వహించిన కులగణన సర్వేలో పేదల్లో 88 శాతం మంది దళిత, గిరిజన, వెనకబడిన, మైనారిటీ వర్గాల వారే ఉన్నట్లు తేలిందన్నారు. దేశంలో వాస్తవ పరిస్థితులకు ఇది సంగ్రహావలోకనం మాత్రమేనన్నారు. "దేశంలో పేదవారు ఎవరు అని మనం ఎప్పుడైనా ఆలోచించామా? వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారు? ఇవన్నీ లెక్కించాల్సిన అవసరం లేదా?" అని ఎక్స్ వేదికగా రాహుల్ ప్రశ్నించారు. "అధికారంలోకి వచ్చాక కులగణన, ఆర్థిక స్థితిగతుల నమోదు అనే రెండు చరిత్రాత్మక చర్యలు తీసుకుంటాం. వీటి ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయొచ్చు. ప్రతీ ఒక్కరికీ సరైన పద్ధతిలో రిజర్వేషన్లు, హక్కులు, భాగస్వామ్యం దక్కుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# 370 స్థానాల్లో భాజపా విజయం..

## ఆర్టికల్ 370 రద్దుకు సరైన గౌరవం: పీయూష్ గోయల్

దిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 370 స్థానాలను కైవసం చేసుకోవడం.. జమ్మూ-కశ్మీర్‌లో 'ఆర్టికల్ 370' రద్దుకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్రాత్మక నిర్ణయం.. దేశంలోని మిగిలిన ప్రాంతాలతో జమ్మూ-కశ్మీర్ (%ఝుఎఎబ ఖుంష్త్రఎఅతీ%)ను ఏకీకృతం చేయడంలో సహాయపడిందని తెలిపారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు మాట్లాడారు. ఆర్టికల్ 370 రద్దు, లోక్‌సభ ఎన్నికల్లో తన లక్ష్యానికి ముడిపెడుతూ భాజపా స్పందించడం ఇదే మొదటిసారి. ఎన్డీయే కూటమిలో ఒడిశా అధికార పార్టీ 'బీజేడీ' చేరుతుందా? అనే దానిపై స్పందిస్తూ.. ఏయే పార్టీలు తమతో జట్టుకట్టనున్నాయో రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని చెప్పారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రయాణంలో భాగం కావాలనుకునే పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భాజపా 370, ఎన్డీయే కూటమి 400కు పైగా సీట్లలో గెలుపును లక్ష్యంగా పెట్టుకోవడమనేది అతి విశ్వాసం, అహంకారం నుంచి వచ్చింది కాదని, పదేళ్ల తమ ప్రభుత్వ సుపరిపాలనపై ఉన్న ధీమా అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలు ప్రపంచ దేశాలనూ ఆశ్చర్యానికి గురిచేస్తాయన్నారు. కాంగ్రెస్‌కు మరో షాక్.. భాజపాలో చేరిన కేంద్ర మాజీ మంత్రి.. ఇదిలాఉండగా.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా మొత్తం 303 సీట్లు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం పలువురు ఎంపీల రాజీనామా తదితర కారణాలతో ఈ సంఖ్య 290కు తగ్గింది. ఈసారి 370కుపైగా స్థానాల్లో గెలుపొందాలనే టార్గెట్‌తో ప్రచారం ముమ్మరం చేసింది. లోక్‌సభ ఎన్నికల కోసం ఇటీవల 195 మందితో తొలి జాబితాను ప్రకటించిన కమలదళం.. మొత్తం 34 మంది కేంద్ర మంత్రులను బరిలోకి దించింది.

# ఈ నెల 17న ఒకే వేదికపైకి ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్?



చిలకలూరిపేట: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మార్చి 17న తెదేపా-జనసేన-భాజపా ఉమ్మడి బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయం సమీపంలో సభా స్థలాన్ని శనివారం తెదేపా నేతలు ప్రత్తిపాటి పుల్లారావు, ఏలూరి సాంబశివరావు, దామచర్ల సత్య, వేపాడ చిరంజీవిరావు, పెందుర్తి వెంకటేశ్, చదలవాడ అరవిందబాబు, జనసేన నేతలు గాదె వెంకటేశ్వరరావు, రాజా రమేశ్ పరిశీలించారు. ఈ సభలో ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు, భవిష్యత్ కార్యాచరణను చంద్రబాబు, పవన్ ప్రకటించనున్నారు. ఎన్డీఏలో తెదేపా చేరిన తర్వాత జరగబోయే తొలి బహిరంగ సభ కావడంతో.. దాదాపు 10 నుంచి 15 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నట్టు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బహిరంగసభకు ప్రధాని మోదీ కూడా హాజరవుతారనే సమాచారం ఉందన్నారు. "చిలకలూరిపేట సభ ద్వారా దేశానికి ఒక సందేశం ఇస్తాం. చంద్రబాబు, పవన్ దిల్లీ వెళ్లిన దగ్గర్నుంచి జగన్, వైకాపాలో కలవరం మొదలైంది. మూడు పార్టీల మధ్య విభేదాలు సృష్టించాలనే దుర్బుద్ధితో వైకాపా ప్రచారం చేస్తోంది. సీఎం జగన్ ఏపీని సర్వనాశనం చేశారనే సమాచారం దిల్లీ పెద్దలకు ఉంది. ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించే సభ చరిత్రలో నిలిచిపోతుంది" అని తెలిపారు.

# సోనియాగాంధీ, లాలూ లక్ష్యాలివే: అమిత్ షా



పట్నా: కాంగ్రెస్, ఆర్జేడీ అగ్ర నాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదల కోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. ప్రధాని మోదీ, భాజపా మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బిహార్‌లో పర్యటించిన ఆయన భాజపా ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. 'కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనకబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూ తన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోదీ, భాజపా మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేస్తుంది. లాలూయాదవ్‌ను హెచ్చరించేందుకే ఇక్కడికి వచ్చాను. మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది' అని అమిత్ షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ.. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోదీ ఆయనకు భారతరత్న పురస్కారం ప్రకటించి సత్కరించారని గుర్తుచేశారు.

# నా రిటైర్మెంట్ అప్పుడే.. రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు

తన రిటైర్మెంట్ గురించి వస్తున్న వార్తలను భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఖండించాడు. ఎప్పుడైతే తాను సరిగ్గా ఆడటం లేదని అర్థమవుతుందో అప్పుడు వెంటనే క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతానని పేర్కొన్నాడు. అయితే.. కొన్నాళ్లుగా తాను అద్భుతంగా ఆడుతున్నానని రోహిత్ వివరించాడు. జియో సినిమా ప్రీ-రికార్డెడ్ ఇంటర్వ్యూలో టీమ్‌ఇండియా వెటరన్ క్రికెటర్ దినేశ్ కార్తిక్‌తో రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. హిట్‌మ్యాన్ సారథ్యంలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో రోహిత్ కెప్టెన్‌గా, ఆటగాడిగా రాణించాడు. రాజ్‌కోట్‌లో జరిగిన మూడో టెస్టు, ధర్మశాలలో జరిగిన ఐదో టెస్టులో సెంచరీలు బాదాడు. "నేను సరిగ్గా ఆడటం లేదని భావించినప్పుడు ఆ విషయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్‌కు వివరించి రిటైర్ అవుతా. కానీ, నిజాయతీగా చెప్పాలంటే గత రెండు, మూడేళ్లుగా నా ఆట మరింత మెరుగైంది. అత్యుత్తమ ఆటతీరును కనబరుస్తున్నా. నేను గణాంకాలు, రికార్డుల గురించి పెద్దగా పట్టించుకునే వ్యక్తిని కాదు. భారీ స్కోరులు చేయడం ముఖ్యమే. కానీ, జట్టు అవసరాలకు తగ్గట్టు ఆడటంపై దృష్టిపెట్టాను. నేను కొంత మార్పు తీసుకురావాలనుకున్నాను. ఆటగాళ్లు చాలా స్వేచ్ఛగా ఆడటం మీరు చూస్తున్నారు. వ్యక్తిగత స్కోర్లు ముఖ్యం కాదు. నిర్భయంగా, మనసును ప్రశాంతంగా ఉంచుకుని బాగా ఆడితే పరుగులు వాటంతటవే వస్తాయి" అని రోహిత్ శర్మ వివరించాడు. రోహిత్ వ్యాఖ్యలను బట్టి అతడు ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించడని అర్థమవుతోంది. దీంతో అతడి ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. జూన్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌లో హిట్‌మ్యాన్ తప్పకుండా ఆడతాడని భావిస్తున్నారు.

# అమరఫలం తెలుసా మీకు..?



నారింజ రంగు టొమాటో పండులా ఉంటుంది. కానీ నోట్లో పెట్టుకుంటే కరిగిపోయేంత మృదువుగా తియ్యని తేనె రుచితో మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంటుంది. అందుకే దాని రుచి మరే పండుకీ సరితూగదు అంటుంటారు. అదే పసిమన్... అమర్‌ఫల్, ఆమ్లోక్ ఫలంగా పిలిచే ఈ ఉత్తరాదిపండుని... ఈమధ్య దక్షిణాదినా పండిస్తున్నారు..! ఆకట్టుకునే రంగులో కనిపించే పసిమన్‌ని చైనీయులు 'కాకి ఖర్జూరం' అనీ, గ్రీకులు 'ఫ్రూట్ ఆఫ్ గాడ్స్' అనీ అంటారు. చైనా, జపాన్‌ల్లో దాదాపు ప్రతి ఇంటి పెరట్లోనూ ఈ చెట్లు ఉంటాయి. దీని గురించిన జానపద కథలూ ప్రాచుర్యంలో ఉన్నాయక్కడ. పండులోని గింజను నిలువుగా కోసినప్పుడు- దానిలోపల స్పూనును పోలిన బొమ్మ ఉంటే ఆ ఏడాది చలి తీవ్రత ఎక్కువనీ, కత్తిలా ఉంటే సాధారణమనీ, ఫోర్క్‌లా ఉంటే తక్కువనీ విశ్వసిస్తారట. అలాగే పచ్చిగా ఉన్నప్పుడు చేదుగానూ, పండాక మధురమైన తీపితో ఉండే ఈ పండును బౌద్ధంలో పరిణితి లేదా మార్పునకు సంకేతంగా చెబుతారు. నిజానికి ఈ పండు మనదేశానికి కొత్తదేం కాదు, చైనాలో మాదిరిగానే ఈశాన్య రాష్ట్రాల్లో పూర్వం నుంచీ పండుతుంది. అయితే స్థానికంగానే పరిమితమైంది. కానీ ఐరోపా, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో బాగా ప్రాచుర్యం చెందింది. దాంతో యూరోపియన్లు 1921లో హిమాచల్‌ప్రదేశ్‌లోని కులూ లోయలో కొన్ని మొక్కల్ని నాటడంతో నాటి నుంచీ అక్కడ వాడుకలో ఉంది. ఈమధ్య దీనికి మార్కెట్ పెరగడంతో కశ్మీరుతోపాటు ఉత్తరాఖండ్, తమిళనాడుల్లోనూ పండిస్తున్నారు. లేత పసుపు నుంచి ముదురు నారింజ రంగుల్లో ఉండే ఈ పండ్లలో వందకి పైగా రకాలున్నాయి. అయితే హృదయాకారంలోని హచియా, టొమాటోని పోలిన హిక్కా, గుమ్మడిని తలపించే ఫ్యుయు రకాల పెంపకమే ఎక్కువ. టానిన్లు ఎక్కువగా ఉండే హచియా, పచ్చిగా ఉన్నప్పుడు చేదుగానూ పండాక తియ్యగానూ ఉంటే, టానిన్లులేని ఫ్యుయు కాయ దశలోనూ తీపి రుచితోనే ఉంటుంది. ఈ చెట్లకు తగినంత నీరు ఉంటే చాలు, పురుగుమందుల అవసరం ఉండదు. కాబట్టి దీన్ని పూర్తి సేంద్రియ పంటగా చెప్పవచ్చు. రెండేళ్లలోనే కాపు మొదలైనా మంచి దిగుబడి రావడానికి ఐదారేళ్లు పడుతుంది. ఏడాదికి ఓ చెట్టు 200 కిలోలకు పైగా కాస్తుందట. జ్యూస్‌లూ సలాడ్లూ బేకింగ్ ఉత్పత్తుల్లో ఈ పండు వాడకం ఎక్కువ. దాంతో స్టార్ హోటళ్లలో వీటికి బాగా డిమాండ్ ఉంది. ఎండుపండ్లగానూ వీటి వాడకం ఎక్కువే. ఆగ్నేయాసియా దేశాల్లో ఆరుబయటే చెక్కలకు వేలాడదీసీ లేదా ఇనుప ట్రేల్లోనూ ఎండబెడతారు.

# మిక్కీమౌస్ చెవుల్లా మార్చేస్తున్నారు!



పెంపుడు కుక్కలకీ, పిల్లులకీ ఇంట్లో పిల్లలతో సమానంగా బట్టల నుంచీ బొమ్మలదాకా కొనేవాళ్లున్నారు. ప్రత్యేక సందర్భాల్లో ఇంటిల్లిపాదితోపాటు ఆయా జంతువులకు మ్యాచింగ్ డ్రెస్‌లు కూడా కుట్టించి ముస్తాబు చేసేవాళ్లను చూస్తున్నాం. చైనాలో అయితే తమ పిల్లలకు ఇష్టమైన మిక్కీమౌస్ కామిక్ పాత్ర చెవుల మాదిరిగా- పెంపుడు జంతువుల చెవులను మార్చేస్తున్నారు. అలాగని అదేదో తాత్కాలిక అలంకరణ అనుకునేరు. లక్షలు ఖర్చు చేసి మరీ వాటి చెవులకు శస్త్రచికిత్స చేయించి మిక్కీమౌస్ చెవులను తలపించేలా మార్చేస్తున్నారు. దీనికి సంబంధించిన చికిత్సకు దాదాపు అరవై రోజుల సమయం పడుతుంది. అందులో భాగంగా పొడవుగా ఉన్న వాటి చెవులను పొట్టిగా కత్తిరించి వెడల్పుగా చేస్తారన్నమాట. వీళ్ల సరదాకోసం పాపం మూగజీవాలు ఎంత నొప్పిని భరిస్తున్నాయో కదా!

# ఈ 5 మసాలాలు వాడితే చాలు..

## ఒంట్లో కొవ్వును కత్తిరించే తీసినట్లే.. నో హార్ట్ అటాక్, నో ఒబేసిటీ..!

ప్రస్తుత మానవ ప్రపంచంలో అధిక మంది ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్య గుండె పోటు. ఈ సమస్యకు శరీరంలో అధికంగా కొలెస్ట్రాల్ ఉండడమే ముఖ్య కారణం. ఇంకా ఈ కొలెస్ట్రాల్ లేదా కొవ్వు కారణంగానే చాలా మంది ఊభకాయం, అధిక బరువు సమస్యలతో కూడా భాధపడుతున్నారు. ఇంకా దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ సహ అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది. అయితే కొన్ని రకాల మందులు, ఆహారపు అలవాట్లలో, ఇంకా జీవనశైలిలో మార్పులతో అధిక కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకునేందుకు సహాయపడతాయి. ఇంకా ఆ క్రమంలో తగినంగా శారీరక శ్రమ చేయడం కూడా చాలా అవసరం. అయితే చాలా మందికి తెలియని విషయమేమిటంటే.. కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవడానికి మన వంటింట్లో ఉండే మసాలా దినుసులు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి. అందుకే మన పూర్వీకుల నాటి నుంచి కూడా మసాలా దినుసులను ఆయుర్వేదంలో ప్రముఖంగా ఉపయోగిస్తూ వచ్చారు. మరి మన శరీరంలోని కొవ్వును తగ్గించుకోవడానికి ఏయే మసాలు దినుసులు ఉపకరిస్తాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం..దాల్చిన చెక్క: కొలెస్ట్రాల్ తగ్గించడంలో దాల్చిన చెక్క బాగా ఉపయోగపడుతుంది. సిన్నమాల్డిహైడ్, సిన్నమిక్ యాసిడ్ అనే సమ్మేళనాలను ఇది కలిగి ఉంటుంది. అందువల్ల చెడు కొలెస్ట్రాల్, రక్తంలోని కొవ్వు ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంతే కాక రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రణలో ఉంచేందుకు కూడా దాల్చిన చెక్క పని చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. అధిక కొలెస్ట్రాల్ ఉన్న వాళ్ళు దాల్చిన చెక్క టీ లేదా వంటలలో అయినా దీన్ని తీసుకుంటే మంచిది. అల్లం: గొప్ప ఔషధ గుణాలు కలిగిన అల్లం మసాలా ఘాటుగా ఉండటమే కాదు.. ఎంత కొవ్వునైనా కరిగించేస్తుంది. ఇందులో జింజెరోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. రక్తప్రసరణను మెరుగుపరచడంలో



సహాయపడుతుంది. ధమనుల్లో ఫలకాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. నల్ల మిరియాలు: నల్ల మిరియాలలో పైపెరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. కాలేయంలో కొలెస్ట్రాల్ నిల్వ ఉండకుండా అడ్డుకుంటుంది. ఇంకా పిత్త ఆమ్లాల స్రావాన్ని పెంచుతుంది. ఆహారం జీర్ణమయ్యేందుకు సహకరిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ పుష్కలంగా ఉన్నందున ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మెంతులు: భారతీయులు తప్పనిసరిగా వంటలలో ఉపయోగించే వాటిలో మెంతులు కూడా ప్రముఖమైనవి. ఇందులో సపోనిన్స్ అనే సమ్మేళనం ఉండడం వల్ల దీనికి కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణం ఉంటుంది. ఇంకా చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. అంతే కాదు మెంతులు జీర్ణక్రియని మెరుగుపరచడంలో సహాయపడతాయి. కడుపులోని మంటలు తగ్గిస్తాయి. ఇది ఆరోగ్యపరంగా మాత్రమే కాదు.. అందానికి జుట్టు సంరక్షణకి కూడా ఉపయోగపడుతుంది. మెంతిపొడి జుట్టుకి పెట్టుకుంటే వెంట్రుకలకు పోషణ లభిస్తుంది. పసుపు: సంప్రదాయ వైద్యంలో వేళ సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న స్పైసెస్ పసుపు. ఇందులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మంటని తగ్గించి కొలెస్ట్రాల్ స్థాయిలని కంట్రోల్ లో ఉంచుకుంటుంది. కర్కుమిన్ చెడు కొలెస్ట్రాల్ ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ని పెంచేందుకు సహాయపడుతుందని పలు అధ్యయనాలు రుజువు చేశాయి. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా చేయడంలో సహాయపడుతుంది.

# దక్షిణ అయోధ్య పై దయ కలిగేనా....?

- ముగ్గురు మంత్రులతోనైనా ముంపు తొలిగేనా
- ముఖ్యమంత్రి హామీ కోసం శబరి వారసుల ఎదురుచూపులు
- పవిత్ర గోదావరి నది తీరం చారిత్రాత్మక పర్యాటక ప్రాంతం ఆదివాసి ప్రకృతి అందాల నిలయం దక్షిణ అయోధ్యగా వెదజల్లిన భద్రాద్రి పట్టణం రాష్ట్ర విభజనకు తోడు పోలవరం ముంపుతో ఈ ప్రాంత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 9 /అక్షరం న్యూస్ : 2014లో మోడీ చేసిన ఆడినెన్ పాపంతో భద్రాచలం ముక్కలుగా విడిపోయి భద్రాచలం సహజ రూపాన్ని కోల్పోతే మరో పక్క పోలవరంతో పెను ప్రమాదం ముంచుకొస్తున్న తరుణంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు మంత్రులు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో భద్రాచలం ముప్పు సమస్య విభజన సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశలు రేకెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో భద్రాచల రామాలయాన్ని విస్మరించిన ఫలితంగా రామాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ పేపర్ కే పరిమితం అయిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తారీఖున ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భద్రాద్రి రామయ్య చెంత ప్రారంభించడానికి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం విచ్చేస్తున్న తరుణంలో రామాలయ అభివృద్ధి ముంపు సమస్య విభజన సమస్యలపై పరిష్కారం దొరుకుతాయన్న ఆశలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రులు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలు దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ఈనెల 11 వ తారీకు నాటికి రామాలయ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉండాలని ఆదేశించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నోటా రామాలయ అభివృద్ధి మాట వినవచ్చని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా ఆంధ్ర లోకి వెళ్లిన పురుషోత్తపట్నం రామాలయ భూముల సమస్య ఇటీవల కాలంలో జటిలం అవటంతో ఆ సమస్యకు ప్రధాన కారణం రామాలయం తెలంగాణలో రామయ్య భూములు ఆంధ్ర ఉండటంతో ఈ సమస్య పరిష్కారం కావాలి అంటే ఐదు పంచాయతీలను భద్రాచలంలో తిరిగి కలపటం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వ పెద్దలు ఆలోచిస్తున్నారని తెలుస్తుంది. గత ఏడాది గోదావరి వరదలతో భద్రాచలం పట్టణం అతల కుతులమైన నేపథ్యంలో ముప్పు సమస్యను శాశ్వత పరిష్కారం కోసం కరకట్ట నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించాలని రాజకీయపక్షాలు కోరుతున్నాయి. అయోధ్య రామ మందిర నిర్మాణం పేరుతో ఎన్నికల బరిలో దిగుతున్న బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంపై బిజెపి చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ రాష్ట్ర ప్రభుత్వం భద్రాచల రామాలయ అభివృద్ధి కి అడుగులు వేస్తే రాజకీయంగా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆ పార్టీ వర్గాలు ఆలోచిస్తున్నాయనిట్టుగా తెలుస్తుంది. ఇప్పటికే సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి భద్రాచల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రం కూడా సిద్ధం చేసిన విషయం తెలిసిందే. గతంలో కూడా ఆ పార్టీ ఆధ్వర్యంలో పోలవరం ముంపు సమస్యపై విభజన సమస్యపై రామాలయ అభివృద్ధిపై దశల వారి పోరాటాలు నిర్వహించిన విషయం కూడా ఈ ప్రాంత ప్రజలకు తెలియంది కాదు. సిపిఐఎం పార్టీ ముందు నుంచి ఏదైతే చెబుతుందో పోలవరం బ్యాక్ వాటర్ తో రామాలయానికి పెను ప్రమాదం తప్పదని కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే భద్రాచలం తీవ్రంగా నష్టం పోయిందని చెప్పిన మాటలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిన ఫలితంగా ఈరోజు భద్రాచల పరిస్థితి ఈ విధంగా ఏర్పడిందని సిపిఐ ఎం పార్టీ ఆరోపిస్తుంది ఏదేమైనప్పటికీ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చే రామాలయ అభివృద్ధితో పాటు విభజన ముంపు సమస్యలపై నిర్దిష్టమైన ప్రకటన చేయిస్తారని శబరి వారసులు ఎదురుచూస్తున్నారు దక్షిణ అయోధ్య పై రేవంత్ కైనా దయ కలగాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు

# ఆల్ పెన్షనర్స్ కార్యాలయములో ఉచిత కంటి పరీక్షలు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 9/ అక్షరం న్యూస్ : లోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో ది.11.03.2024 సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వరంగల్ శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి వరంగల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయి. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులే. కంటి పరీక్షల అనంతరం క్యాటరాక్టు కలిగినటువంటి వారిని అదే రోజు ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్లు నిర్వహించి ఉచితముగా మందులు భోజన వసతి సౌకర్యాలు కల్పించి తిరిగి భద్రాచలంలోనే మన కార్యాలయంలో వారి వాహనాలలో తీసుకువచ్చి దింపుతారు కావున అందరూ ఈ అవకాశమును ప్రభుత్వ పెన్షనర్లు ఉపాధ్యాయులు ఉద్యోగులు హెల్త్ కార్డు కలిగిన పోలీసు మరియు జర్నలిస్టులు ఉపయోగించవలసినదిగా కోరుతున్నాము. అలాగే వైట్ కార్డు కలిగిన వారికి ఉచితముగానే కంటి పరీక్షలు నిర్వహిస్తారు కంటి పరీక్షలకు అందరూ అర్హులే కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి.ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కోశాధికారి కె ఎస్ ఎల్ వి కోశాధికారి డి కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ. ఉపాధ్యక్షులు రాజబాబు. టి.శివ ప్రసాదు. సుబ్బయ్య చౌదరి. గో ర్సా మురళీకృష్ణ. ఎం కిషన్ రావు. చుక్కా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి కాలనీ నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులుఅల్లాడి పాల్ రాజ్.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 9/ అక్షరం న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కి ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించగలరని వినతి పత్రాన్ని అందించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా ఏఎంసీ కాలనీలో ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవిస్తున్నారని, రెక్కాడితే గాని డొక్కాడని దుర్భర జీవితం కడుపుతున్న పేద ప్రజలకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకుంటదని ఆశపడ్డ నిరుపేదలకు నిరాశ మిగిల్చిందని, ప్రస్తుత ప్రభుత్వం పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం తమరి ద్వారా వస్తుందని నమ్మకంతో విన్నవించడం జరుగుతుందని అన్నారు. పేదల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఏఎంసి కాలనీలో 20 ఇండ్లుగా అద్దె ఇళ్లల్లో నివసిస్తున్న ఎస్సీ ,బీసీ మైనార్టీ కులాల పేదలకు అండగా ఉండి ఆదుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగమణి, బర్ల భవాని, మొరంపల్లి అనూష, వాల్లారపు జయమ్మ, సందా మేరీ, మొరంపల్లి పుల్లమ్మ, దరిసిన చర్ల పద్మ, రాచమల్ల కుమారి, మోతుకూరి రమాదేవి, గద్దల శేషమ్మ, కుసుమ,అరుణ, పూసం సుజాత, వెన్నె రేవతి, ఎస్.కె మోదిన బి, కొంగ లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## కాళీపట్నం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శివోహం ఆర్ట్ క్యాంపు నిర్వాహణ

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 9/ అక్షరం న్యూస్ :**

కాళిపట్నం ఆర్ట్స్ అకాడమీ వారు గత 8 సంవత్సరములుగా శివరాత్రి సందర్భంగా శివోహం ఆర్ట్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ యేడాది మణికొండ శ్రీరాంనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ స్త్రీల దినోత్సవం సందర్భంగా సుమన్ టీ.వీ సీ.ఈ.ఓ నిరుపమ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారిణీలు 16 మంది, చిత్ర కారులు 16 మంది పాల్గొన్నారు. ఆదివారంతో ముగియనున్న ఈ కార్యక్రమంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆరోగ్య శిభిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అందులో రావుస్ ఈ.ఎ.న్టీ జీవీస్ రావు, శ్రీరామ్ క్లినిక్స్ ఎముకల డాక్టర్ శ్రీనివాస్ బోగ, ఏ.ఎం క్యూర్ హాస్పిటల్ జనరల్, మధు మేహ డాక్టర్ శ్రీనివాస్ ఆదిత్యా, గైనిక్ డాక్టర్ దివ్యా బట్వూ, అక్షయ డెంటల్ డాక్టర్ శ్రీకాంత్, మెడ్కేర్ హాస్పిటల్ వారి కార్డియాలజీస్ట్, మధు మేహ రక్త పరీక్ష, ఫస్ట్ కేర్ ఫార్మసీ బీ.పీ, ఎత్తు, బరువు, బీ.ఎమ్.ఐ పరికరంతో ఊబకాయం, క్రొవ్వు అనాలిసిస్ పరీక్షలు చేస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని హెల్త్ క్యాంప్ బృందం ఆర్గనైజర్ బి. శివరామకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షుడు మనోహర్, సంఘ సభ్యులు, వీ.ఆర్.ఫర్ సహయోగ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందె లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ్, 64కళలు.కామ్ ఎడిటర్ కళాసాగర్, సినీ వినోదం.కామ్ ఎడిటర్ రాంబాబు, బాపూజీ బత్తుల తదితరులు పాల్గొన్నారు.

# బిజేఆర్ యూత్ ఉపవాస దీక్షలో ఉన్నవారికి అల్పాహారం అందజేత

- బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం ఈదమ్మ పోచమ్మ దేవాలయం వద్ద శివరాత్రి జాగరణ గ్రాండ్ సక్సెస్
- బిజేఆర్ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి జాగరణ కార్యక్రమం
- పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు యువత
- ఉర్రూతలూగించిన ఆర్కెస్ట్రా భక్తి గీతాలు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 9/ అక్షరం న్యూస్ : హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణలతో ఉపవాస దీక్షలను చేపట్టి సాయంత్రం దేవాలయ చేరుకొని ఉపవాస దీక్షలను విరవింప చేసే పండుగ మహాశివరాత్రి. సాయంత్రం జాగరణ కార్యక్రమాలను ఆయా దేవాలయాల వద్ద ఎంతో ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ కోవలోనే సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం యువత మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జాగరణలో ఆర్కెస్ట్రా ఏర్పాటుచేసి భక్తి గీతాలను ఆలపిస్తూ ప్రతి ఒక్కరిని అబ్బురపరిచారు. బిజేఆర్ యువత ఉపవాస దీక్షలో ఉన్న ప్రతి ఒక్కరికి పండ్లు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే ప్రతి పండుగలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.

## త్రివేణి పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

- విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 9/ అక్షరం న్యూస్ : రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనీ వారు నిర్వహించిన సైన్స్ పోటీలలో భద్రాచలం త్రివేణి పాఠశాలకి చెందిన 8వ తరగతి పి. పూజా స్రవంతి మరియు వి. నిహారిక లకు ద్వితీయ బహుమతి అదేవిధంగా పి శ్రీ సాయి వేద వైష్ణవి మరియు బి తపస్విని తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మూడవ బహుమతి రావడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జంగాల మంజుల మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ విధంగా ఈ వార్షిక సంవత్సరంలో ఎన్నో పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులైనరని దీనికి సహకరించిన తల్లిదండ్రులకి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ విద్యార్థిని విద్యార్థులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలోనే జరిగే పోటీలలోనే కాకుండా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు ,వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి ,అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి విద్యార్థులను అభినందించారు

## ప్రభుత్వ జూనియర్ కాలేజీకి మహర్దశ

- ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం నూతన భవన నిర్మాణానికి భారీ వితరణ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 9 /అక్షరం న్యూస్ : తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తానా అధ్యక్షులు ప్రముఖ ఎన్నారై ఈ కళాశాల యందు పూర్వ విద్యార్థి అయినటువంటి తాళ్లూరి జయ శేఖర్ మరియు స్థానిక శాసనసభ్యులు తెల్ల%శీ%వెంకటరావు కళాశాల అభివృద్ధి మాజీ చైర్మన్ అడుసుమిల్లి జగదీష్ కమిటీ సభ్యులు చావా లక్ష్మీనారాయణ భద్రాద్రి కళాభారతి కోఆర్డినేటర్ అల్లం నాగేశ్వరరావు మరియు తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరి పల్లి వంశీ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాలలో తమకు ఉన్న అనుభూతులు సిబ్బందితో పంచుకొని ఈ కళాశాల అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను కల్పించుటకు తమ వంతు బాధ్యతగా ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్ కృష్ణవేణి మరియు సిబ్బందితో చర్చించి స్థానిక శాసనసభ్యులు తెల్ల%శీ% వెంకటరావు నూతన భవన నిర్మాణం కొరకు 50 లక్షలు (అక్షరాల 50 లక్షల రూపాయలు) మంజూరు చేయగా దానికి అనుబంధంగా ఈ కళాశాల పూర్వ విద్యార్థి అయినా డాక్టర్ జయ శేఖర్ తాళ్లూరి ట్రస్టు ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరుకు అనుమతి తెలిపినారు. ఈ కళాశాల అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయించినందుకు శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కి మరియు తాళ్లూరి జయ శేఖర్ కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ కృష్ణవేణి మరియు అధ్యాపకులు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసినారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విద్యుత్ శాఖ ఏఈ రాజేష్**



ఖమ్మం/తల్లాడ మార్చి 9 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. తల్లాడ, అన్నారుగూడెం, గోపాలపేట పరిశ్రమలు కు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు. మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపిస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

# మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా ?

- ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్
- బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది చూస్తున్న కాంగ్రెస్
- బిజెపి కూడా వేచిచూసే ధోరణి



మార్చి9((అక్షరంన్యూస్)

ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఎదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

# సంక్షేమ పథకాలతో ఓటు బ్యాంకు

**నగదు బదిలీతో మరోమారు అధికారం**

**అభివృద్ధి కార్యక్రమాలకు చెల్లుచీటి**

అమరావతి,మార్చి9((అక్షరంన్యూస్)

అమరావతి ఉద్యమాన్ని జగన్ ఉక్కుపాదంతో అణివేస్తున్నారు. ఆందోళన లను పట్టించుకోక పోవడం..లేదా వారికి వ్యతిరేకంగా ఇతర గ్రూపులను రెచ్చగొట్టడం..చంద్రబాబు తన కులం వారి కోసం అమరావతిని తయారు చేసారని ప్రచారం చేయడంలో సిఎం జగన్ విజయం సాధించారు. ఈ క్రమంలో విశాఖను రాజధానిగా చేసుకునే క్రమంలో అక్కడ భూ కార్యకలాపాలు ఎప్పుడో ఊపందుకున్నాయి. త్వరలోనే విశాఖకు రాజధాని అంటూ మరోమారు ప్రకటించారు. ఇక అక్కడే ప్రమాణం చేస్తానని , గెలిచివచ్చేది తానేనని జగన్ ప్రకటించారు. అమరావతి కేసు సుప్రీంలో ఉండగానే ఆయన తన విశాఖ రాజధాని కలను సాకారం చేసుకునే దిశగా వేగంగా పావులు కదిపినా సాకారం కాలేదు. అమరావతి భూముల విషయంలో రైతుల ఆందోళనలను పట్టించుకోక పోవడం కూడా అలవాటుగా చేసుకున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇబ్బడి ముబ్బడిగా కంపెనీలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి మేళ్లు పొందిన వారి నుంచి వాటిలో 'పెట్టుబడులు' పెట్టించారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. కేసులు పడ్డాయి. జైలుకు కూడా వెళ్లారు.ఇక తాజాగా ఎపిలో అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు ఖాళీ ఖజానాకు నిదర్శనంగా మారింది. సంక్షేమం పేరిట అడ్డమైన పథకాలు అమలు చేస్తూ బలమైన ఓటు బ్యాంకు ఏర్పాటుకు ఆయన ఎత్తుగడ వేశారు. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ కార్యక్రమాలను సంక్షేమం పేరుతో అమలు చేయడం వల్ల రాష్ట్రం దివాళా దిశగా చేరింది. ఖజానా ఖాళీ అయ్యింది. అప్పులపాలు అవుతు న్నప్పటికీ ఎవరు కూడా ఎదరించడం లేదు. ఎదరించినా పట్టించుకోవడం లేదు. తమకు సహాయం చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, జగన్ అప్పులు చేసి మరీ ఇస్తున్నాడని ఆయనపై సానుభూతి వెల్లువెత్తేలా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను జగన్ తీర్చబోరు. ప్రజలు కూడా తమకు ఏమి వస్తుందా అన్నదే చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి కలిగే నష్టాన్ని గమనించడం లేదు. రేపటి గురించి ఎవరు కూడా పెద్దగా ఆలోచించడం లేదు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించి సంక్షేమ మోడల్‌ను ఎంచుకోవడంలోనే జగన్ వ్యూహం దాగి ఉంది. సంక్షేమం మాటున పన్నుల భారం వేస్తున్న ప్పటికీ, ప్రజలకు తమపై భారం పడిందన్న విషయమే తెలియడం లేదు. అధికార పార్టీ నాయకులందరూ సంక్షేమ పథకాల గురించే మాట్లాడుతున్నారు గానీ అభివృద్ధి ఊసే ఎత్తడం లేదు. ఈ ఐదేళ్లలో తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని ఆ రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రెడ్డి చేసిన ప్రకటన చూస్తుంటే..నవ్వు తెప్పిస్తోంది. ఎక్కడ ఎన్ని పరిశ్రమలు వచ్చాయో తెలియదు. కెసిఆర్ లాగా తమది ధనిక రాష్ట్రం అన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రి జగన్ రాజకీయ ఒడిదుడుకులు ఇంకా ఎదుర్కో లేదు. కారణం టిడిపి కూడా బలంగా లేకపోవడమే. పోలీసులను, అధికార వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో ఫలితాలను ఏకపక్షం చేసుకుంటున్నారు. దీంతో ప్రజలు కూడా తమవైపే ఉన్నారని అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. నిజానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధికార పార్టీకి అంత అనుకూలంగా ఏమీ లేవు. అధికారంతోపాటు డబ్బు కూడా పుష్కలంగా ఉన్నందున ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయి.

# ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సిద్ధం కావాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 9/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి పర్యటన విజయవంతం అయ్యేలా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. శనివారం నాడు సాయంత్రం భద్రాచలం మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్ రాజ్ మరియు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు. ముందుగా సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారనితెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు చేసిన హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా ఎస్పీ తనిఖీ చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లుచేయాలన్నారు.దేవస్థానం మరియు బహిరంగ సభ జరిగే ప్రదేశాలలో ఎలక్ట్రికల్, జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కొరకు వసతి ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం నకు వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచి నీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీవో భద్రాచలం ను ఆదేశించారు.

సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని అలాగే దానికి సంబంధించిన ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.బార్కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని అందుకు ప్రత్యేకంగా లైజన్ ఆఫీసర్ను నియమించి ప్రజలు ఏ మండలం నుంచి వస్తున్నారో వారు సమావేశం కాగానే తిరిగి గమ్యస్థానాలకు చేరే విధంగా సంబంధిత లైజన్ ఆఫీసర్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. సమావేశానికి వచ్చే ప్రజలకు సమయానుకూలంగా మంచినీటి సౌకర్యం భోజన వసతి కల్పించాలని అలాగే వీవీఐపీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫోటో కాల్ సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ డిపార్ట్మెంట్ తరఫున సమావేశం జరిగే చోట మరియు దేవస్థానం పరిసరాలలో రెండు అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని అలాగే డాక్టర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలని ఫైర్ స్టేషన్ కి సంబంధించిన వాహనాలు దేవస్థానం మరియు పబ్లిక్ మీటింగ్ జరిగే మణుగూరు మార్కెట్ యార్డులలో అందుబాటులో ఉంచాలని అలాగే ప్రజలకు వివిధ టాయిలెట్స్ పరంగా ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వివిఐపీలు బసచేసే గెస్ట్ హౌస్లలో నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్టీవో కే దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు , ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్ వైద్యశాఖ ప్రోగ్రామ్ అధికారి రవిబాబు , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇండియా కూటమిలో వయనాడ్ చిచ్చు

**సిపిఐకి ఎలా సర్ది చెబుతారన్నదే ప్రశ్న**

న్యూఢిల్లీ,మార్చి9(అక్షరం న్యూస్ :

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమిలో కొత్త వివాదం మొదలైంది. కేరళ వాయనాడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ మళ్లీ బరిలో ఉంటారని కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసింది. దీంతో పొత్తు ధర్మాన్ని విస్మరించారన్న ప్రచారం మొదలయ్యింది. వాయనాడ్ నుంచి ఈసారి బరిలో ఉంటామని ఇప్పటికే సీపీఐ ప్రకటించడంతో మిత్రపక్షాల మధ్య పోరు తప్పేలా లేదు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా భార్య అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఎలా సర్ది చెబుతారన్నది కూడా ఇప్పుడు ముఖ్యం. సిపిఐ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేస్తుందన్నది కూడా ముఖ్యం కానుంది. అయితే కాంగ్రెస్ తొలిజాబితా కూడా విడుదల కావడంతో సీపీఐ పోటీ నుంచి విరమించుకుంటుందా లేక బరిలో కొనసాగుతామని ప్రకటిస్తుందా అనేది తేలాల్సి ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, వాయనాడ్ నియోజకవర్గాల నుంచి రాహుల్ పోటీ చేశారు. నాటి ఎన్నికల్లో అమేథీలో రాహుల్‌ను బీజేపీ అభ్యర్థి స్మృతీఇరానీ ఓడించారు. అదే సమయంలో వయనాడ్‌లో భారీ మెజార్టీతో గెలుపొందారు. నాటి నుంచి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భావి ప్రధానిగా ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో వెనక్కి తగ్గరాదని చూస్తోంది. కేరళలో కూడా ఇదే ప్రచారం అవుతోంది. రాహుల్ గెలిస్తే ఇక ప్రధాని అవుతారని మాట్లాడుతున్నారు. అయితే ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వాయనాడ్ ఎంపీగా అనర్హత వేటు పడటం ఆ వెంటనే పునరుద్దరణ జరడగం చకచకాజరిగిపోయాయి. పరువు నష్టం కేసులో దోషిగా నిలబడి వాయనాడ్ కోల్పోయే పరిస్థితి ఏర్పడినా కోర్టు తీర్పుతో రాహుల్‌కు రిలీఫ్ దక్కింది. దీంతో మరోమారు వాయనాడ్‌లో ఆయనకు అనుకూల పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంలా ఇండియా కూటమిలోని పక్షాలు పరస్పరం ఢీ కొంటున్నాయి. ఢిల్లీలో పొత్తు ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ-కాంగ్రెస్ పంజాబ్‌లో పరస్పరం తలపడుతున్నాయి. ఇప్పుడు కేరళలో కూడా ఇండియా కూటమిలోని పక్షాలు అన్ని నియోజకవర్గాల్లో పరస్పరం తలపడతాయా లేక వయనాడ్ స్థానానికి మాత్రమే పరిమితమౌతాయా అనే విషయంలో ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.

# కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ

**సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్‌ల టాటా**

**పార్టీని వీడి బిజెపిలో చేరిన సీనియర్ నేతలు**

భోపాల్,మార్చి9అక్షరం న్యూస్ :

లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ పచౌరీని ఆ పార్టీ మూడుసార్లు రాజ్యసభకు పంపింది.1990 96 మధ్య రాజ్యసభ సభ్యుడు, రెండోసారి 1996 2002 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2002 నుండి 2008 వరకు మూడోసారి పెద్దల సభకు పంపింది కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు సురేష్ పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా పేరుంది. పచౌరీ 1981 83లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 85లో మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 1985 88లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1984 90లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1990లో హోం, రక్షణ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, 1990 96లో రాజ్యసభ సభ్యుడు, 1995 96లో కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ సహాయ మంత్రి, 1996 2002 సంవత్సరంలో రాజ్యసభ సభ్యుడు, 2000 సంవత్సరంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ (ప్యానెల్), 2002 2008లో రాజ్యసభ సభ్యుడు, 2004లో చీఫ్ విప్ రాజ్యసభ సభ్యుడు, 2004 2008 మధ్య కాలంలో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సభ్యులుగా కొనసాగారు.

2008 2011లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ముఖ్య నాయకులందరూ బీజేపీలో చేరుతున్నారని మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం దిక్కులేనిదిగా అభివర్ణించారు. స్వాతంత్ర్యం తర్వాత మహాత్మా గాంధీ కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమమని, కాంగ్రెస్‌ను వెంటనే రద్దు చేయాలని, కొత్త పార్టీ పెట్టుకోవాలని సూచించారన్నారు. కానీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధికార స్వార్థంతో కాంగ్రెస్‌ను రద్దు చేయకుండా ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు శివరాజ్ సింగ్ చౌహాన్. 'జవహర్‌లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ కోరికను నెరవేర్చలేదు, కానీ రాహుల్ గాంధీ ఈ కోరికను నెరవేర్చిన తర్వాత మాత్రమే నిట్టూర్పు విడిచిపెడతారు. కాంగ్రెస్ నాయకత్వంతో విసిగిపోయిన వారి ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా బీజేపీలో చేరుతున్నారు అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

# సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం






**హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)**

మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్.

'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇటీవల నిర్వహించిన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్ (ఫ్రాన్స్)లో ప్రదర్శితమై, ఎనిమిది అవార్డులు, ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్సులో రెండు పురస్కారాలు కైవసం చేసుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానుల తో పంచుకున్నారు. మామయ్యల ఆశీస్సులతో ఇది సాధ్యమైందంటూ పోస్ట్ పెట్టారు. కొత్త ప్రొడక్షన్ హౌస్‌కు 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. 'నాకెంతో ఇష్టమైన మా అమ్మ పేరు మీద.. ఆవిడకు నేనిచ్చే బహుమతిగా నిర్మాణ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

# హాస్యభరితంగా సాగిన ప్రేమలు




**హైదరాబాద్, మార్చి9( (అక్షరంన్యూస్)**

మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్ తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్ట్స్ చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. సచిన్ (నస్లీన్ కె గఫూర్) కేరళలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తాడు, పై చదువులకోసం యూకే వెళ్లాలని అనుకుంటూ ఉంటాడు, అప్లై చేస్తాడు, కానీ వీసా రాదు. ఇంట్లో అమ్మ, నాన్నలు మాట్లాడుకోరు, పోట్లాడుకుంటూ వుంటారు, బేకరీ వ్యాపారం కూడా సచిన్ కి బోర్ కొడుతుంది. తన స్నేహితుడు అమూల్ (సంగీత్ ప్రతాప్) సలహాతో, అతనితో పాటు సచిన్ హైదరాబాదు వచ్చేస్తాడు. ఇక్కడ గేట్ పరీక్షలకి ప్రిపేర్ అవటానికి తర్ఫీదు తీసుకుంటూ ఉంటాడు. ఇక్క రీను (మమిత బైజు) అనే సాఫ్ట్ వేర్ లో పనిచేసే అమ్మాయితో పరిచయం అవుతుంది, ఆమెని ప్రేమిస్తూ ఉంటాడు, కానీ ఆమెతో మాత్రం చెప్పడు. రీను ఆఫీసులో సీనియర్ ఉద్యోగి అయిన ఆది (శ్యామ్ మోహన్) కి రీను అంటే ఇష్టం, ఆమెని ఎలా అయినా ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటూ ఉంటాడు. డబ్బులు సరిపోక సచిన్ హైదరాబాదులో ఒక బేకరీలో వుద్యోగంలో చేరతాడు. ఇక ఇక్కడ నుండి సచిన్ తన ప్రేమ వ్యవహారం రీనుకు చెప్పాడా, ఆమె దానికి సమాధానం ఏమని చెప్పింది? రీను ఆఫీసులో తనకి చాలా దగ్గరగా ఉండటం చూసిన ఆది కూడా రీనుకి పెళ్లి గురించి ప్రస్తావిస్తే అతనికి ఏమి సమాధానం చెప్పింది? ఈ ప్రేమ వ్యవహారాల్లో అమూల్, కార్తీక పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'ప్రేమలు' సినిమా చూడాల్సిందే! యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. ఇది మలయాళంలో సంచలనం సృష్టించింది. దర్శకుడు గిరీష్ ఎడి కేవలం ప్రేక్షకులను బాగా



ఎంటర్ టైన్ చెయ్యడం కోసమే ఈ వినోదాత్మకమైన కథని రాసుకొని సినిమాగా చిత్రీకరించినట్టు అర్థం అవుతుంది. పాండెమిక్ వచ్చిన దగ్గరనుండీ మలయాళం సినిమాలను తెలుగు ప్రేక్షకులు విపరీతంగా చూడటం మొదలెట్టారు, అందుకని మలయాళం సినిమా వస్తోంది అంటే తెలుగు ప్రేక్షకులకి కూడా ఆసక్తి పెరిగింది. 'ప్రేమలు' ఒక గొప్ప కథతో తీసిన సినిమా అని చెప్పలేము, కానీ తెలిసిన, చూసిన కథనే ఇప్పుడున్న యువకులు ఎలా ప్రవర్తిస్తారు, మాట్లాడుకుంటారు, వారిమధ్య వచ్చే సంభాషణలు ఇవన్నీ దర్శకుడు చాలా తెలివిగా చూపించాడు. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు. సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే వుంటారు. సినిమా అంతా యువత నేపథ్యంలో తీసి, వాళ్లనే టార్గెట్ చేసినా, అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. క్లైమాక్స్ ఏమీ గొప్పగా ఉండదు, అందరూ ఊహించినట్టుగానే ఉంటుంది. హైదరాబాదులో ప్రదేశాలను మలయాళం చిత్ర నిర్వాహకులు ఇంత చక్కగా చూపిస్తుంటే, మన తెలుగు వాళ్ళు మనదగ్గరే ఇంత మంచి ప్రదేశాలను పెట్టుకొని చిత్రీకరణ కోసం ఎక్కడెక్కడికో వెళ్లి చెయ్యడం విచారకరం. సంగీతం బాగుంది. చివరగా, 'ప్రేమలు' సినిమా యువత నేపథ్యంలో వచ్చిన కథే అయినా, కుటుంబంతో సహా అందరూ చూడగలిగిన సినిమా. మొదటి నుండి చివరి వరకూ వినోదాత్మకంగా ప్రతి సన్నివేశంలోనూ నవ్వులు పండించే సినిమా ఇది. హాయిగా నవ్వుకోవచ్చు. తెలుగులో మాటలు రాసిన ఆదిత్యకి తెలుగు విజయంలో చాలావరకు క్రెడిట్ వెళుతుంది.



# విడాకుల వార్తలకు నయన్ చెక్

**హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)**

విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్దార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.

# పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

**ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్**



**హైదరాబాద్, మార్చి9( (అక్షరంన్యూస్)**

గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు,, ÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.

# సస్పెన్స్ ,థ్రిల్లర్ మూవీలో ఎస్తర్

**హైదరాబాద్, మార్చి9( (అక్షరంన్యూస్)**



ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్యలో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.

# 112 ఏళ్ల చారిత్రక రికార్డ్‌ను సమం చేసిన రోహిత్ సేన

హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో టీం ఇండియా వరుస విజయాలను నమోదు చేసింది. దీంతో భారత జట్టు 112 ఏళ్ల రికార్డును సమం చేసింది. ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంతో టీమిండియా చారిత్రక రికార్డు సృష్టించడం విశేషం. టెస్టు క్రికెట్‌లో తొలి మ్యాచ్‌లో ఓడి ఆ తర్వాత 4-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియాకు ప్రత్యేక రికార్డు ఉంది. ఇంతకుముందు టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలాంటి అరుదైన ఫలితాలు 3 సార్లు మాత్రమే వచ్చాయి. 1897-98, 1901-02లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఓడిపోయి, ఆ తర్వాత రెండుసార్లు 4-1 తేడాతో సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత 1912లో ఇంగ్లండ్ జట్టు ఇలాంటి ఘనత సాధించింది.ఇప్పుడు వరుసగా 112 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ జట్టును 4-1 తేడాతో ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది టీమిండియా. దీంతో తొలి మ్యాచ్‌లో ఓడి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్‌ఇండియా ప్రపంచంలో మూడో జట్టుగా నిలిచింది. కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో టీమ్ ఇండియా ఇలాంటి అరుదైన రికార్డును లిఖించడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయం. విరాట్ కోహ్లి, మహ్మద్ షమీ, కేఎల్ రాహుల్ (తొలి మ్యాచ్ ఆడాడు), అజింక్యా రహానే, ఛతేశ్వర్ పుజారా వంటి స్టార్ ఆటగాళ్లు లేకుండానే భారత్ 4-1తో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టును ఓడించింది. ఈ అపూర్వ విజయాన్ని నమోదు చేసిన రోహిత్ సేన.. సరికొత్త చరిత్ర సృష్టించడం విశేషం.

## చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్న అశ్విన్!

హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)




ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు కెరీర్‌లో వందో టెస్ట్ అన్న విషయం తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన యాష్.. బ్యాటింగ్‌లో మాత్రం నిరాశపరిచాడు. 5 బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. దాంతో చిరస్మరణీయ టెస్టులో అశ్విన్ ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన మూడో భారత క్రికెటర్‌గా రికార్డుల్లో నిలిచాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి భారత క్రికెటర్‌గా దిలీప్ వెంగసర్కార్ (1988) ఉన్నాడు. ఈ జాబితాలో చతేశ్వర్ పుజారా (2023) రెండో స్థానంలో ఉండగా.. రవిచంద్రన్ అశ్విన్ (2024) మూడో స్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా వందో టెస్ట్‌లో డకౌటైన తొమ్మిదో ఆటగాడిగా యాష్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. వందో టెస్ట్‌లో డకౌటైన తొలి ఆటగాడు వెంగసర్కార్ కావడం విశేషం. అలెన్ బోర్డర్ (1991), కోట్నీ వాల్ష్ (1998), మార్క్ టేలర్ (1998), స్టీఫెన్ ఫ్లెమింగ్ (2006), బ్రెండన్ మెక్‌కల్లమ్ (2016), అలిస్టర్ కుక్ (2019), చతేశ్వర్ పుజారా (2023) తమ వందో టెస్ట్‌లో డకౌట్ అయ్యారు.ఇక ఐదో టెస్ట్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ పటిష్ట స్థితిలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు చేసింది. దాంతో 255 పరుగుల ఆధిక్యంలో రోహిత్ సేన కొనసాగుతుంది. కుల్దీప్ యాదవ్ (27), జస్ప్రీత్ బుమ్రా (19) క్రీజ్‌లో ఉన్నారు. రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110) సెంచరీలు చేయగా.. యశస్వి జైస్వాల్ (57), దేవ్‌దత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) హాఫ్ సెంచరీలు చేశారు.

## ధర్మశాల విక్టరీలో ఈ ఐదుగురే కీలకం

హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)

ధర్మశాలలో జరిగిన ఐదో, చివరి టెస్టులో కేవలం మూడు రోజుల్లోనే భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో 5 టెస్టుల సిరీస్‌ను భారత్ 4-1తో కైవసం చేసుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఓడిపోయింది. ఆ తరువాత, రోహిత్ సేన బలమైన పునరాగమనం చేసి ఇంగ్లండ్ బేస్ బాల్‌ను దెబ్బతీసింది. వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ తర్వాత భారత్ ఇప్పుడు ధర్మశాల టెస్టులో విజయం సాధించింది. ధర్మశాల టెస్టులో భారత్ విజయంలో ఐదుగురు ఆటగాళ్లు కీలక పాత్ర పోషించారు. ధర్మశాల టెస్టులో భారత్ తొలిరోజే తన పట్టును పటిష్టం చేసుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లోనే 218 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేయడంలో ఇద్దరు బౌలర్లు కీలక పాత్ర పోషించారు. ఒకరు కుల్దీప్ యాదవ్ కాగా మరొకరు ఆర్ అశ్విన్. తొలి ఇన్నింగ్స్‌లో కుల్దీప్ 5 వికెట్లు, అశ్విన్ 4 వికెట్లు తీశారు. ఈ సమయంలో, కుల్దీప్ టెస్టులో తన 50 వికెట్లను కూడా పూర్తి చేశాడు. అదే సమయంలో అశ్విన్ తన 100వ టెస్టులో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. బౌలర్ల తర్వాత రోహిత్-గిల్ బ్యాట్‌తో భారీ స్కోర్లు నమోదు చేశారు. యశస్వి జైస్వాల్ అవుట్ అయిన తర్వాత, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశారు. ఇద్దరూ తమ తమ స్టైల్‌లో సెంచరీలు సాధించారు. రోహిత్, గిల్‌ల మధ్య రెండో వికెట్‌కు 171 పరుగుల భాగస్వామ్యం ఈ టెస్టులో భారత్‌ను డ్రైవింగ్ సీటులో కూర్చోబెట్టింది. 110 పరుగుల వద్ద గిల్ ఔట్ కాగా, 103 పరుగుల వద్ద రోహిత్ ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో రోహిత్, గిల్‌లకు ఇది రెండో సెంచరీ కావడం విశేషం. అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని తొలి టెస్టులోనే అర్ధశతకం సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్ కూడా హాఫ్ సెంచరీ చేయడంతో భారత్ 470 పరుగులు దాటింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరిసిన అశ్విన్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ తన స్పిన్‌కు తగ్గట్టుగా బ్రిటీష్ ఆటగాళ్లను డ్యాన్సులు చేయించి తొలి మూడు వికెట్లను తీశాడు. ఇంగ్లండ్ జట్టు తొలి షాక్ నుంచి తేరుకోలేకపోయింది. భారత జట్టు అందించిన 259 పరుగుల ఆధిక్యాన్ని తగ్గించలేక 195 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో విజయం సాధించింది. బెన్ ఫాక్స్ బౌలింగ్‌లో అశ్విన్ 36వ టెస్టు ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు. జాక్ క్రాలీ, ఒల్లీ పాప్, బెన్ డకెట్, బెన్ స్టోక్స్, బెన్ ఫోక్స్‌లను అశ్విన్ అవుట్ చేశాడు.

## అరకులోయలో ఘోర ప్రమాదం

### రెండు బైకులు ఢీ: నలుగురుమృతి

అల్లూరి జిల్లా,మార్చి9(అక్షరంన్యూస్)

అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరకులోయ మండలం గన్నెల రహదారిలో మాదల పంచాయతీ నంది వలస గ్రామం వద్ద బైక్‌లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అరకులోయ-లోతేరు రహదారిలో గల నందివలస గ్రామంలో శుక్రవారం రాత్రి జాతర జరుగుతోంది. ఆ జాతరకు వెళ్లి వస్తున్న రెండు బైక్‌లను అరకులోయ నుంచి వెళుతున్న బైక్ దమ్మగుడి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చినలబుడు ప్రాంతానికి చెందిన బురిడీ హరి (17), గొల్లూరి అమలాకాంత్ (13) లోతేరు ప్రాంతానికి చెందిన త్రినాధ్ (32 ), భార్గవ్ (4)లు ప్రమాదంలో మృతి చెందారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ధర్మశాలలో ఘన విజయం..





హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ల సెంచరీల తర్వాత, రవిచంద్రన్ అశ్విన్ అద్భుత బౌలింగ్‌తో భారత్ ఐదో టెస్టులో ఇంగ్లండ్‌ను ఓడించింది. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో జరిగిన ఐదో, చివరి టెస్టు మ్యాచ్‌లో మూడో రోజైన శనివారం ఇంగ్లండ్‌ను భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను భారత్ 195 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో ఈ సిరీస్‌ను భారత్ 4-1తో కైవసం చేసుకుంది. మూడు రోజుల్లో ముగిసిన ఈ సిరీస్‌లో ధర్మశాల టెస్టు తొలి మ్యాచ్. అంతకుముందు నాలుగు మ్యాచ్‌లు నాలుగో రోజు వరకు సాగాయి. టీమ్ ఇండియా సాధించిన ఈ విజయం చాలా చారిత్రాత్మకమైనది. ఎందుకంటే టెస్ట్ క్రికెట్‌లో 112 సంవత్సరాల తర్వాత, ఒక జట్టు మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడి 4-1 స్కోరుతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత జట్టు అగ్రస్థానం దక్కించుకుంది. మొత్తం 74 పాయింట్లతో 68.52 పాయింట్ల శాతంతో తొలి స్థానంలో నిలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ (2023-25) డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ 2023తో ప్రారంభమైంది. గత రెండు ఎడిషన్ల మాదిరిగానే, ఈసారి కూడా 9 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. చివరికి టాప్ 2 జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి.%ౌెజ% 2023-25లో మొత్తం 27 సిరీస్‌లు, 68 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రతి జట్టు స్వదేశంలో, విదేశాల్లో 3-3 సిరీస్‌లు ఆడాలి. ఫైనల్ 2025లో లార్డ్స్‌లో జరుగుతుంది. అంతకుముందు 2021లో, ఫైనల్‌ను సౌతాంప్టన్‌లో, 2023లో ది ఓవల్‌లో నిర్వహించారు.మార్చి 9, 2024 నాటికి అప్ డేట్ వివరాల మేరకు ఇక్కడ అందించాం. ఈ రెండేళ్లలో ఆస్ట్రేలియా భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంకలతో 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇక ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా, వెస్టిండీస్, శ్రీలంక, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లతో ఆరు సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంకలతో పాకిస్థాన్ ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో భారత్ తన 6 సిరీస్‌లను ఆడాల్సి ఉంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌లతో దక్షిణాఫ్రికా 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లతో శ్రీలంక 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్ తన 6 సిరీస్‌లను ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంకతో ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్‌లతో ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. భారత్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్‌లతో వెస్టిండీస్ 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది.

# ఇన్సెంటివ్ స్కీమ్ ప్రకటించిన జైషా..

హైదరాబాద్, మార్చి9((అక్షరంన్యూస్)

ఇంగ్లండ్‌తో ధర్మశాలలో జరిగిన ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్, 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఆ వెంటనే భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జై షా కీలక నిర్ణయం తీసుకున్నారు. టెస్టు క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు బీసీసీఐ టెస్ట్ క్రికెట్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించిందని జైషా ప్రకటించారు. ఈ పథకం కింద భారత ఆటగాళ్లు టెస్టులు ఆడేందుకు పొందుతున్న ఫీజుల్లో భారీగా పెరుగుదల కనిపించింది. దీని కింద ఒక సీజన్‌లో 75 శాతం మ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు ఇవ్వనున్నారు. ప్లేయింగ్-11లో లేని ఆటగాడికి రూ.22.5 లక్షలు లభిస్తాయి. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. తొలి టెస్టులో భారత్ ఓడిపోయి, ఆ తర్వాత వరుసగా నాలుగు విజయాలు సొంతం చేసకుంది. భారత అగ్రశ్రేణి ఆటగాళ్లు కూడా ఈ సిరీస్‌లో లేరు. దీని తర్వాత బీసీసీఐ తీసుకున్న నిర్ణయం కచ్చితంగా ఆటగాళ్లకు ఎంతో సంతోషాన్ని కలిగించి ఉండాలి. ఈ పథకం ప్రకారం, ఒక సీజన్‌లో జట్టు మొత్తం టెస్ట్ మ్యాచ్‌లలో 75 శాతం ప్లేయింగ్-11లో చేరిన ఆటగాళ్లకు ఇవ్వనుంది. అంటే ఒక్కో మ్యాచ్‌కి మొత్తం రుసుము రూ. 45 లక్షలు అన్నమాట. అలాగే, 75 శాతం మ్యాచ్‌ల్లో జట్టులో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.22.5 లక్షలు లభిస్తాయి. 50 శాతం మ్యాచ్‌ల్లో ప్లేయింగ్-11లో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు మొత్తం రూ. 30 లక్షలు అందనుంది. అదే సంఖ్యలో మ్యాచ్‌ల్లో జట్టులో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.15 లక్షలు లభిస్తాయి. దీని కంటే తక్కువకు ఈ పథకం వర్తించదు. అలాంటి వాళ్లు ప్రస్తుత మ్యాచ్ ఫీజును పొందుతారు. ప్రస్తుతం ప్లేయింగ్-11లో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.15 లక్షలు లభిస్తున్నాయి. దీన్ని మరింత సరళంగా వివరిస్తే.. టీమ్ ఇండియా ఒక సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లు ఆడితే, ఈ మ్యాచ్‌లలో 75 శాతం మ్యాచ్‌లు 7గా ఉంటాయి. ఈ మ్యాచ్‌లలో ప్లేయింగ్-11లో చేరిన ఆటగాళ్లకు రూ.45 లభిస్తుందని బీసీసీఐ తెలిపింది. ప్లేయింగ్-11లో లేని ఆటగాళ్లకు రూ.22.5 లక్షలు లభిస్తాయన్నమాట. ఒక ఆటగాడు టీమ్ ఇండియా ప్లేయింగ్-11లో తొమ్మిది మ్యాచ్‌లలో 50 శాతం అంటే 5-6 మ్యాచ్‌లలో భాగమైతే, అతను ఒక్కో మ్యాచ్‌కు రూ. 30 లక్షలు, జట్టులో ఉన్న ఆటగాడికి రూ. 15 లక్షలు అందుకుంటారు. దీని కంటే తక్కువ ఉన్న వారికి పాత రుసుములే అందుతాయి. జై షా సోషల్ మీడియా సైట్ ఎక్స్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. ఈ పథకం 2022-23 నుంచి ప్రారంభమైందని ఆయన ప్రకటించారు.ఇటీవల కొంతమంది ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్, దేశవాళీ క్రికెట్‌ను పూర్తిగా విస్మరించి, ఐపీఎల్‌పైనే ఫోకస్ చేశారు. ఐపీఎల్‌కు సిద్ధమవుతున్నారు. దీన్ని ఎదుర్కోవడానికి బీసీసీఐ బహుశా ఈ పథకాన్ని ప్రారంభించింది. దేశవాళీ టోర్నీల మ్యాచ్ ఫీజులను పెంచాలని బీసీసీఐ పట్టుబట్టిందని, ఈ టోర్నీలను విస్మరించలేమని కొద్దిరోజుల క్రితం మీడియాలో వచ్చిన సంగతి తెలిసిందే.

# ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై దాడి

### టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి,మార్చి9(అక్షరంన్యూస్)

ఓటమి భయంతోనే దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడికి పాల్పడ్డారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బాబాయి బాత్రూం మర్డర్ కేసు మిస్టరీ వీడుతుందనే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రా యాన్ని మార్చలేరని జగన్ తెలుసుకోవాలన్నారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఒకవైపు చె÷-లలెల్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో జగన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడన్నారు. పులివెందులో జగన్ రెడ్డి అరాచకాలకు, అకృత్యాలకు కాలం చెల్లిందన్నారు. వైఎస్ ఫ్యామిలీ నాలుగైదు దశాబ్దాలుగా పులివెందులను శాసించారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి ముసుగు తొలగిపోవడంతో పులివెందుల ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారన్నారు. ఆ ఫ్రస్టేషన్లో దాడులకు తెగబడుతున్నాడన్నారు. కేసులు, దాడులు, దౌర్జన్యాలతో భయపెట్టి కాలం నెట్టుకు రావాలని చూస్తున్నారన్నారు. వివేకా హత్యకు గొడ్డలి అందించిన చేయి ఎవరిదో దస్తగిరి రెండు రోజుల క్రితం బయటపెట్టాడని అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ రెడ్డి హత్యా రాజకీయాలకు, దాడులు, దౌర్జన్యాలకు కాలం చెల్లిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంకా నీ నియంతృత్వ పోకడలు, ఫ్యాక్షన్ వ్యవహారం చెల్లదన్నారు. దస్తగిరి తండ్రిపై దాడి చేయడంతోనే పులివెందులలో జగన్ రెడ్డి ఓటమి ఖరారైపోయిందన్నారు. తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని అచ్చెన్నాయుడు కోరారు.

# మళ్లీ జగన్‌దే అధికారం

### సింగిల్‌గా పోటీచేసి అధికారంలోకి వస్తాం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం,మార్చి9((అక్షరంన్యూస్)



ఈ ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసి, అత్యధిక స్థానాలు సాధిస్తామని

రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. నలభై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. కులమతాలు, పార్టీలు చూడకుండా సీఎం జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకుని పథకాలు అమలు చేశారని అన్నారు.గతంలో లాగా జన్మభూమి కమిటీలు పెట్టీ ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివఅద్ధి జరిగిందా.. అని ప్రశ్నించారు. ఇక్కడ టీడీపీ నుండి పోటీ చేస్తున్న వ్యక్తి టీడీపీ హయాంలో ఏమి అభివృద్ధి చేశారని విమర్శించారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడు, అందుకే వివిధ పార్టీలను ఊదక్కటెలు లాగా తెచ్చుకుంటున్నారని దుయ్యబట్టారు.

చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పథకమైన గుర్తుపెట్టుకునేలా చేయలేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం అని అన్నారు. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్ జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

## ఆలయ ఈ.ఓ. కృష్ణప్రసాద్‌కు కౌన్సిలర్ నరాల శేఖర్ ఆత్మీయ సన్మానం...

కేదారేశ్వరస్వామి ఆలయ సందర్శన నేపథ్యంలో...



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 09 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 21వ వార్డులో గల రాజన్న ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి డి.కృష్ణ ప్రసాద్ ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు.దర్శనానికి వచ్చిన పురజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా తగు జాగ్రత్తలు తీసుకొమ్మని ఆలయ సిబ్బంది తగు సూచనలు చేశారు. శ్రీ కేదారేశ్వర ఆలయాన్ని ఈఓ కృష్ణ ప్రసాద్ సందర్శించిన నేపథ్యంలో స్థానిక 21వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ వారికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.వీరివెంట ఆలయ ఏఈఓ ప్రతాప నవీన్ కుమార్,అప్పాల కరుణాకర్,పూదరి శేఖర్ వార్డు ప్రజలు నేరెళ్ల శ్రీధర్ గౌడ్ తూపుకారి శ్రీనివాస్, కొప్పుల లింగమూర్తి,నేరెళ్ల ప్రశాంత్, కూరగాయల శేఖర్, ,తదితరులు పాల్గొన్నారు.

## ఇసనపల్లి కమలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/తల్లాడ మార్చి 9 (అక్షరంన్యూస్) :** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఇసనపల్లి కమలమ్మ ఎండ తీవ్రతకు వడదెబ్బ కలిగి అనారోగ్యంతో మృతి చెందారు.. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు కమలమ్మ కు నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కమలమ్మ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో ఎల్లంకి వెంకటయ్య, రాకేష్, గ్రామ నాయకులు ఉన్నారు.

## అక్రమ తవ్వకాలపై తహసిల్దార్‌కు ఫిర్యాదు

- చర్యలు తీసుకోవాలని తహసీల్దారును కోరిన బిజెపి నాయకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 09 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో వంగర ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆరోపించాడు. శనివారం భీమదేవరపల్లి మండల తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశాడు. టిప్పర్లతో బయటి ప్రాంతాలకు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని, దానిని అరికట్టాలని తహసిల్దారును కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో గత కొన్ని రోజులుగా ధరణి కన్స్ట్రక్షన్ కి చెందిన కొంతమంది వ్యక్తులు గత కొంతకాలం నుండి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో అక్రమ మట్టి రవాణా చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు యదేచ్ఛగా తరలించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని మీడియా సమావేశంలో కోరారు. ఇందులో గండు సారయ్య, శ్రీ రామోజీ శ్రీనివాస్, దొంగల వేణు, బైరి సదానందం, సింగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాలుగొన్న జీ.ఏంలు





**రామగిరి/ పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** ఆర్జీ -3, ఏపీఏ ఏరియాలోని ఎస్ అండ్ పిసి ఆవరణలో గల త్రయంబకేశ్వరాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఆర్జీ-3 జిఎం ఎన్. సుధాకర్ రావు, ఏపీఏ జిఎం కే. వెంకటేశ్వర్లు లు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమము లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మి నారాయణ, అధికారులు కే.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్ రెడ్డి, కే.ఐలయ్య, గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా పకడ్బందీ చర్యలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- 90 రోజుల వ్యవధిలో 30 వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశాం
- ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు
- పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి -09 అక్షరం న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చోరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1400 పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని , అదేవిధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేటు రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చు కోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నలి జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూలి యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బేంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని, యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్ %డ% స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు, 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వారికి ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ ఎ.సురేష్ ,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అవకతవకలు లేకుండా చూస్తా





- ఎమ్మెల్యే విజయరమణరావు

**ఓదెల/పెద్దపల్లి మార్చి 09(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సహకార సంఘం సీఈవో అంజిరెడ్డి మరియు సంఘ సభ్యులు తో కలిసి ఘనంగా గజమాలతో సన్మానించారు. అదేవిధంగా సహకార సంఘం నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్యతోపాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రైతుల కండల్లో ఆనందం నింపడం కోసమే పని చేయాలని అదేవిధంగా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవక లేకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని ఆ తర్వాత ఏదైనా సమస్య వస్తే నా దృష్టికి తీసుకొస్తే దాన్ని వెంటనే పరిష్కరిస్తానని అన్నారు అదేవిధంగా.దేశంలోనే కరీంనగర్ సహకార సంఘం చాలా ప్రఖ్యాతిగాంచిందని అందులో భాగంగా పొత్కపల్లి సహకార సంఘం చాలా పెద్దదన్నారు. సహకార సంఘం అభివృద్ధి చెందాలంటే రైతులు తమ డిపాజిట్లను కార్పొరేట్ బ్యాంకులలో కాకుండా రైతుల సొసైటీ అయిన సహకార సంఘంలో డిపాజిట్ చేసి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు.పొత్కపల్లి సహకార సంఘం చాలా వెనుకబడి ఉందని ప్రస్తుతం దాని అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అంతేకాక చైర్మన్,వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు సహకార సంఘం అభివృద్ధి చేయడానికి అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాక గత పాలకుల కాలంలో రైతులు వడ్లు విక్రయించిన సమయంలో కనీసం ట్రక్కు సీటు ఇచ్చే పరిస్థితి లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ల ప్రకారం అలాంటి పరిస్థితి రాకుండా ధాన్యం జోకిన వెంటనే ట్రక్సిట్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం రైతులు వడ్లను అమ్ముకున్న మూడు లేదా నాలుగు రోజులలో అకౌంట్లో పడేవిధంగా కటింగ్ లేకుండా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పొత్కపల్లి గ్రామానికి మానేరు నుండి మంచినీటిని తాగిస్తానని హామీ ఇచ్చిన మేరకు ప్రస్తుతం 40 లక్షల రూపాయలతో మంజూరు చేసామని ఎలక్షన్ తర్వాత దాని పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సౌకర్యమే కాక గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య సీఈఓ అంజిరెడ్డి డైరెక్టర్లు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కట్కూర్ కవిత కోట విజయ గుగులోత్ పరిష కాంతల సమ్మిరెడ్డి చింతం కుమార్ స్వామి దేవేందర్ రెడ్డి ఎంపీడీవో జీ తిరుపతి ఎంపిఓ ఎండి వాజిద్ నాయకులు సిహెచ్ విజయేందర్ రెడ్డి పిట్టల రవికుమార్ అంబాల కొమురయ్య పడాల రాజు డాక్టర్ రాజయ్య అంకం రమేష్ బైరి రవి. రెడ్డి రజనీకాంత్ ఎంపీటీసీ రాగిడి రవీందర్ రెడ్డి కంకణాల భాస్కర్ రెడ్డి నాగపురి రవి గోలి లింగారెడ్డి నోముల సాగర్ రెడ్డి గొడుగు ఐలయ్య సహకార సంఘం సిబ్బంది తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల నృత్య ప్రదర్శన అదుర్స్..





- నగర శివాలయాలలో పరమశివుడికి నృత్య నీరాజనం..!

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** చిన్నారుల నృత్య ప్రదర్శన అదుర్స్..ఉజ్వల నృత్యఖని ఆర్ట్ అకాడమీ, రాంమందిర్ , మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ నటరాజ స్వామికి నాట్య నీరాజనం సమర్పిస్తూ "నాట్యం పూజా కరిశ్యామిం" అనే నాదాన్ని ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు. నాట్యాన్ని కేవలం ప్రదర్శన రూపకంగా కాకుండా భక్తి మార్గం లో తీసుకెళ్తూ నాట్య ఔన్నత్యాన్ని పంచమ వేదం గొప్పతనాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉజ్వల నృత్యఖని శిష్య బృందం చే గోదావరిఖని లోని పలు దేవాలయాలలో శుక్రవారం రాత్రి నాట్య ప్రదర్శనలు మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించారు.శ్రీ కోదండ రామాలయం, మార్కండేయ కాలనీ శివాలయం లలో కూచిపూడి పరవశించే విధంగా నృత్యఖని నిర్వాహకురాలు గుమ్మడి ఉజ్వల శిష్య బృందం చిన్నారులచే కూచిపూడి నాట్యం ప్రదర్శించారు.చిన్నారులు గజ్జె పూజా కార్యక్రమం ముగించుకొని నాట్య ప్రదర్శన కొనసాగించారు.శిష్యులు సహస్ర,వంశిక,శాన్వి,వైష్ణవి,చరష్యా,హానిక, అన్విక ,ఆనంది,తనస్వి,శరణ్య,శహన్య,సమీక్ష చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన కనుల విందుగా ఆలరించాయి.వారికి నృత్యఖని అకాడెమీ కళా ప్రవేశం సర్టిఫికేట్ను అందచేశారు.ఈ అవకాశం కల్పించిన ఆలయ అర్చకులు, కమిటీ కి ఉజ్వల గుమ్మడి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ స్వయం భూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.స్వామి వార్లను పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా దేవస్థాన ఆవరణలో ఎడ్లబండి పోటీలను నిర్వహించారు.ఈ ఎడ్ల బండి పోటీలను స్థానిక మాజీ సర్పంచ్ రాందేని రమ కోటయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ పోటీలలో 17 ఎడ్లబండి పోటీలో నిలువుగా ప్రథమ బహుమతి పావుతులం బంగారం,ద్వితీయ బహుమతి 10 తులాల వెండి,తృతీయ బహుమతి 8 తులాల వెండిని అందజేశారు.ఈ ఎడ్ల బండి పోటీలను చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చిఆసక్తిగాతిలకించారు.ఆనంతరంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల స్వామి,స్థానిక నాయకులు ,ఆలయ భక్త బృందం,నాయకులు,గ్రామ యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అంగడిలో లయన్స్ క్లబ్ స్ఫూర్తి అన్నదాన కార్యక్రమం



**జ్యోతి నగర్ మార్చ్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని శనివారం వారసంతలో గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి నేతలు చింతల సతీష్ జ్యోతి వివాహ దినోత్సవ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రామగుండం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడిచే వీల్స్ ఆన్ మీల్స్ వాహనం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరిఖని లయన్స్ క్లబ్, స్ఫూర్తి అధ్యక్షులు సందినేని గోపాలరావు హాజరుకాగా లయన్స్ రమణారావు ప్రకాష్ రంగరాజు విజయ్ కిరణ్ రవి సతీష్ శైలజ పాల్గొన్నారు .

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చింతల కిరణ్ శౌరికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**ఖమ్మం/ వైరా మార్చి 9 (అక్షరంన్యూస్):** శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చింతల కిరణ్ శౌరి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్.. ఖమ్మం నగరానికి చెందిన చింతల కిరణ్ శౌరి తత్వశాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్.జి.లక్ష్మణ్ పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. రవీంద్రనాథ్ ఠాగూర్స్ విజన్ ఆఫ్ రెలీజియన్ అండ్ ఎడ్యుకేషన్: ఎ ఫిలాసఫికల్ అనాలసిస్ అంశంపై కిరణ్ శౌరి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.ఈ సందర్భంగా కిరణ్ శౌరిని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ కోటయ్య ,ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందించారు.

## గృహ జ్యోతి విద్యుత్ టెన్షన్ టెన్షన్

- 200లోపు రీడింగ్ తిరిగిన కరెంటు బిల్లులు..
- జీరో బిల్లులు రాకపోవడంపై ఆందోళన



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మర్చి 9 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో అర్హులైన గృహ జ్యోతి లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లులు రాకపోవడంపై ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలనే అట్టహాసంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించింది.అయితే 200 లోపు కరెంటు మీటర్ రీడింగ్ తిరిగితేనే గృహ జ్యోతి పథకానికి వినియోగదారులు అర్హులు అవుతారని ప్రభుత్వం ప్రకటించింది.కాగ గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు చిన్న మల్లయ్య అనే వినియోగదారుడు కి చెందిన కరెంటు మీటరు నెలసరి రీడింగు 87 యూనిట్లు తిరిగింది.అయితే 200 లోపు మీటరు తిరుగుతే జీరో బిల్లు రావాల్సి ఉండగా 329(మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయల) కరెంటు బిల్లు వచ్చిందని వినియోగదారుడైన బొంగు చిన్న మల్లయ్య లబో దిబోమంటున్నాడు. ఈ విషయాన్ని సెస్ అధికారుల దృష్టికి తీసుకువెళితే ఎంపీడీవో ఆఫీసులో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారని వాపోయాడు.ఏలాంటి బకాయి కూడా తాను లేనని అలాంటప్పుడు జీరో బిల్లు రాకపోగా కరెంటు బిల్లు రావడం ఏంటి అని చిన్న మల్లయ్య ప్రశ్నించాడు.ఇలా చాలా మంది జీరో బిల్లులు రాకపోవడతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.గృహ జ్యోతి పథకం వినియోగదారులందరికీ అందించాలని కోరుతున్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా వడ్డేపల్లి రామచందర్



**జ్యోతి నగర్ మార్చు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బిజెపి సీనియర్ నాయకులు గత 38 సంవత్సరాలుగా బిజెపిలో వివిధ పోస్టుల్లో పనిచేస్తూ అంకితభావంతో ఉన్న ఎన్ టి పి సి ఉద్యోగి బి ఎం ఎస్ నాయకులు వడ్డేపల్లి రామచందర్ కు అరుదైన అవకాశం లభించింది. జాతీయ ఎస్సీ కమిషన్ లో సభ్యులుగా ఆయన నిర్మించారు ఈ మేరకు శనివారం ఢిల్లీ నుంచి ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులుగా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖనిలో సింగరేణి కార్మికుని కొడుకు అయినా వడ్డపల్లి రామచంద్ర చిన్ననాటి నుంచి బిజెపిలో చురుకైన కార్యకర్తగా ఉన్నారు. ప్రస్తుతం ఎన్టీపీసీ బిఎంఎస్ కార్యదర్శి ఆయన పనిచేస్తున్నారు. వడ్డేపల్లి రామచంద్ర నియామకం పట్ల బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి బి ఎం ఎస్ నాయకులు సాగర్ రాజు విజయ మోహన్ కంది శ్రీనివాస్ త్రి దండ పానీ శ్రీనివాస్ రామ్ రెడ్డి పి నరేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## మహిళా సాధికారతే లక్ష్యం..

- పెనుగొండ ఉపేంద్రరావు




**ఖమ్మం/వైరా మార్చి 9 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మహిళలకు ఉపాధి నిమిత్తం వివిధ రకాలైన సామాగ్రి సమకూర్చుతూ వారికి ఆర్థిక చేయూతనిస్తున్నామని వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక అమ్మ వాటర్ ప్లాంట్ నందు కొణతాలపల్లి నాగేశ్వరరావు మనోహరి వారి పెళ్లిరోజును పురస్కరించుకొని మనోహరి జ్ఞాపకార్థం వారి కుమారులు నగేష్ తాటిపూడి కి చెందిన వికలాంగురాలు అయిన నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి నాగేశ్వరరావు, నగేష్ ,కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు తాడికొండ రాము శారద, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కళ్ళు.. ఇద్దరికి చూపు..!

- నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచి..



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** గోదావరిఖనిలోని తిలక్ నగర్ కు చెందిన అనిగాల కనకమ్మ(60) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. నేత్రదానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రచురించవచ్చని కుటుంబ సభ్యులకు జర్నలిస్ట్ కోలేటి భాస్కర్ అవగాన కల్పించారు. దింతో కనకమ్మ నేత్రాలను దానం చేయడానికి ఆమె భర్త అంకూస్, కొడుకులు పోశాలు, ఓదెలు, రమేష్, కూతురు పుష్పలత ముందుకు వచ్చారు. టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి ఆధ్వర్యంలో సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంకు కు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాత కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, ప్రతినిధులు చంద్రమౌళి, కే. ఎస్. వాసు, భీష్మాచారి, అన్నపూర్ణ, శారదా, కవిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

# రాజన్న ఇప్పుడు వెళ్తున్నాం.. మళ్లీ నీ దర్శనానికి వస్తాం..

ుచల్లంగా చూడు రాజన్న అంటున్న భక్తులు.
ుఅందరి సహకరంతో మహా జాతర విజయవంతం.
ుప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
ు3 లక్షలకు పైగా మంది భక్తుల రాక.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 09 (అక్షరం న్యూస్): అందరి సహకారం, సమన్వయంతో మహాశివరాత్రి జాతర విజయవంతమై%శీ%దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహా శివరాత్రి జాతర విజయవంతమైన సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ శనివారం వేములవాడలో మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడగలిగామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రూ.4.5 కోట్లతో భక్తులకు సౌకర్యాలు కల్పించిందన్నారు.

**మంత్రి ప్రత్యేక చొరవ..**

జాతర విజయవంతం కు మార్గదర్శనం చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తమకు అందుబాటులో ఉంటూ జాతర ఏర్పాట్ల పై పలు సూచనలు, సలహాలు అందజేశారని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉంటూ పర్యవేక్షణ చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులకు విప్ ధన్యవాదాలు తెలియజేశారు.

**మీడియాకు ధన్యవాదాలు**

మహా శివరాత్రి జాతర, దక్షిణ కాశీ గా ప్రసిద్ది చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాశస్త్యాన్ని మీడియా ప్రపంచానికి చాటి చెప్పిందని విప్ కొనియాడారు. జాతరను విజయవంతం చేయడంలో సహకారం అందించిన మీడియా ప్రతినిధులకు విప్ కృతజ్ఞతలు తెలిపారు.

**అన్ని శాఖల అధికారులు, సిబ్బంది..**

ఈనెల 7 వ తేదీన మహా శివరాత్రి జాతర ప్రారంభం కాగా, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది జాతర పనుల్లో కష్టపడి పనిచేశారని, భక్తులకు ఇబ్బంది లేకుండా తమ వంతు కృషి చేశారని విప్ వివరించారు. ఆర్టీసీ సంస్థ దాదాపు 400 బస్సులను కేటాయించి.. 3వేల ట్రిప్పులు నడిపిందని తెలిపారు. దాదాపు 3 లక్షలకు పైగా మంది భక్తులు తరలి వచ్చి రాజన్నను దర్శించుకున్నారని జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఆర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయం వివరాలు ఈ ఓ వెల్లడించారు.

07.03.24 రోజున రూ.24,22,392
8-3-2024రోజున రూ.74,06,600

**ఆలయ ఈఓ కు సన్మానం**

రాజన్న ఆలయంలో మూడు రోజులుగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతం కావడానికి కృషి చేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆలయ సిబ్బంది తో పాటుగా ప్రెస్ మీడియా మిత్రులకు ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. జాతర విజయవంతంగా నిర్వహించినందుకు గానూ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం కార్యాలయంలో ఆలయ ఈఓ. డి కృష్ణ ప్రసాద్ ను కలిసి అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంకేపల్లి హరికిషన్ గౌరవాధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు నాగుల మహేష్ అరుణ్ ఎడ్ల శివ సాయి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ క్యాంపు పరిశీలన**

రాజన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రోటో కాల్ కార్యాలయం నందు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆలయ ఉద్యోగులతో కలిసి ఈఓ కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. అనంతరం అక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఎంత మంది భక్తులు మెడికల్ క్యాంపును ఉపయోగించుకున్నారని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఈఈ,రాజేష్,ఎలక్ట్రిక్ డి. శేఖర్ తదితరులు ఉన్నారు.







# మంత్రి కొండా సురేఖ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

-గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జి బండారి సునంద్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి09/అక్షరం న్యూస్:** మండల పరిధిలోగద్వాల్ పట్టణంలో బిఎస్పి కార్యాలయంలో శనివారం మంత్రి కొండా సురేఖ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను రౌడీ అని అనుచిత వాక్యాలు సరికాదు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జి బండారి సునంద్ మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. అనంతరం సునంద్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కొండా సురేఖ మంత్రివర్యులు ప్రవీణ్ కుమార్ పై రౌడీ అని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు కాబట్టి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి ఎందుకంటే శ్రీమతి కొండా సురేఖ రౌడీయిజం మీకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నది అందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అనడం తప్పు కాబట్టి మీరు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. అదేవిధంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టకపోవడం మేమందరం స్వాగతిస్తున్నాం మీకెందుకండీ ఇవన్నీ కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ కాంగ్రెస్ పార్టీ కూడా పొత్తు పెట్టుకోవడం మీకు గుర్తుకు రాలేదా ఎందుకు ఈ విధంగా మచ్చలేనటువంటి అవినీతి లేనటువంటి నిజమైన నాయకుడ్ని రౌడీ అనడం చాలా దుర్మార్గమైన చర్య కాబట్టి మేము వెంటనే క్షమాపణ తక్షణమే చెప్పాల్సిందిగా కోరుతున్నాం అని గద్వాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి సునంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిగారు కూడా మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.మరియు ఉపాధ్యక్షులు సవరన్న మాట్లాడుతూ కొండా సురేఖ వెంటనే మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తుంది బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. నియోజకవర్గ కోశాధికారి సంఘాల వెంకట్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యాంగ బద్ధమైన విలువలు కలిగిన వ్యక్తి రౌడీ అని అనడం చాలా దుర్మార్గమని అని అన్నారు.

# మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్‌ను నిలుపుదల చేయాలి..

- మద్యం డిపో ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తున్న.. మద్యం షాపుల నిర్వాహకులు
- మద్యం కొనుగోళ్లను నిలిపివేసిన బార్ షాప్ ల నిర్వాకులు...



**ఖమ్మం/ వైరా మార్చి 9 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా ఐఎంఎల్ డిపోలో మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ను నిలుపుదల చేయాలని మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు. వ్యాట్ టాక్స్ నిరసిస్తూ బార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలను నిలిపివేశారు. డిపోలో మద్యం అమ్మకాలు లేకపోవడంతో డిపో వెలవెలబోయింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్ లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని దీనికి అదనంగా వాట్ టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచటం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని వాట్ టాక్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కరించే అంతవరకు కొనుగోలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐఎంఎల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, గొర్రెపాటి నరేష్, సుబ్బారావు, వైన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.





# గ్రామాలు మౌలికమైన వసతులతో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం





**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**ఓదెల/పెద్దపల్లి మార్చి 09(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని ఏడు గ్రామాలలో దాదాపు కోటి పైసలుకు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గోపరపల్లి గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ సిడిపి ?10 లక్షల రూపాయలతో మరియు అంతర్గత సీ.సీ రోడ్డు ఎంజీ ఎన్నారై ఈజీఎస్ ? 5 లక్షల రూపాయల నిధులతో మరియు పోచమ్మ ఆలయం వద్ద నూతన బోర్వెల్ మోటార్ (మండల 15 హెచ్ టి ఫైనాన్స్ )2.11 లక్షల రూపాయల నిధులతో మరియు నూతన రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సిడిపి?10 లక్షల రూపాయల నిధులతో అదేవిధంగా హరిపురం గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు ఎంజి ఎన్నారై ఈజీఎస్ ?5 లక్షల రూపాయల నిధులతో మరియు కొలనూర్ గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు ఎంజి ఎన్నారై ఈజీఎస్ ? 10 లక్షల రూపాయల నిధులతో మరియు పోత్కపల్లి గ్రామంలో నూతన కుమ్మరి సేవా సంఘం కమ్యూనిటీ హాల్ సిడిపి ? 5 లక్షల రూపాయల నిధులతో మరియు అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం%బ% కోసం డి ఎం ఎఫ్ టి ?10 లక్షల రూపాయల నిధులతో మరియు అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం కోసం ఎంజి ఎన్నారై ఏజీఎస్ ? 15 లక్షల రూపాయల నిధులతో అదేవిధంగా రూపునారాయణపేట గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ఎస్ డి ఎఫ్ ?10 లక్షల రూపాయల నిధులతో మరియు కనగర్తి గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం కోసం ఎంజి ఎన్నారై ఈజీఎస్ ?10 లక్షల రూపాయల నిధులతో అదేవిధంగా ఓదెల మండల కేంద్రంలో నూతన అంతర్గత ఎంసీ ఎన్నారై ఈజీఎస్ ?15 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల లో మౌలికమైన వసతులతో కూడిన అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తప్పకుండా అన్ని గ్రామాలు అభివృద్ధి అయ్యేవిధంగా చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి సదయ్య ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి నాయకులు పడాల రాజు బైరి రవి పిట్టల రవికుమార్ అంబాల కొమురయ్య నోముల సాగర్ రెడ్డి కంకణాల భాస్కర్ రెడ్డి అంకం రమేష్ కట్కూరు సమ్మిరెడ్డి గోలి లింగారెడ్డి సిహెచ్ విజయేందర్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ నాగపురి రవి తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రావన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి...



**ఖమ్మం /తల్లాడ మార్చి 9 (అక్షరంన్యూస్):** సిపిఐ ఎంఎల్ ప్రజా పంధా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటయోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 8వ వర్ధంతి శనివారం తల్లాడ మండలం అంజనాపురం గ్రామం వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కోసం 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న కామ్రేడ్ రవన్న అడివి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం పరుస్తూ పేద ప్రజలు విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి రవన్న కార్మిక వర్గ పోరాటాలు కూడా కార్మికుల శ్రమను ఏ విధంగా పెట్టుబడదరులను ధోచుకుంటారో విషయాలను కూడా సంక్షిప్తంగా కార్యకర్తలకు చెప్పి వాళ్ళు కూడా చైతన్యం పరిచినటువంటి గొప్ప వ్యక్తి కామ్రేడ్ రవన్న కామ్రేడ్ రవన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థ మార్పు చెందుతుంది.

కామ్రేడ్ రావన్న లక్ష్యాలు ఆశయాలు నేరవెరలంటే ప్రతి కార్యకర్త ప్రజాసమస్యలపై నిరంతరం పని చేయాలని కార్మిక వర్గం కూడా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించినపుడు మాత్రమే రావన్న కు నిజమైన నివాళులర్పించినట్లు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు ఏసు, కాజా మియా, గోపాలకృష్ణ, శ్రీనివాసరావు, నారాయణ, రాంబాబు, చాంద్బియా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..

**- విడిజి టు నంబూరు మధు**




**ఖమ్మం/వైరా మార్చి 9 (అక్షరంన్యూస్):** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు చేసిన మహిళలను ఘనంగా సన్మానించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విడిజి %××% నంబూరు మధు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని గృహిణిగా ఉంటూనే వారి హక్కుల కోసం జరిగే పోరాటాల్లో చురుగ్గా పాల్గొంటూ సూచనలు సలహాలు ఇస్తున్నారని వారి పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని మరి అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శక్తి ఎంతో గొప్పదని నేటి మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాజకీయాల్లో రాణిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న విజయాల ఎందుకు నిదర్శనం అన్నారు వృత్తి వ్యాపార స్వయం ఉపాధి రాజకీయ రంగాల్లో మహిళలు స్వశక్తితో ముందుకు దూసుకెళుతున్నారని తెలిపారు సమాజంలో మహిళలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళల్ని సన్మానిస్తున్నామని ఇప్పటికే ప్రభుత్వాలు వివిధ రంగాలు వివిధ రకాలుగా మహిళలను ప్రోత్సహిస్తున్నారని వారిలో ఉన్న వివిధ రకాల ఆలోచనలను ప్రపంచానికి తెలియజేయడమే లయన్స్ క్లబ్ యొక్క ఉద్దేశమని ఆయన తెలియజేసినారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాత బస్టాండ్ రోడ్డు ప్రక్కన సీజనల్ పండ్లు కాయలు అమ్ముకొనే మహిళకు రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత చేతుల మీదుగా డిస్టిక్ చైర్ పర్సన్ హంగర్ రిలీఫ్ కె. వి ప్రసాద్ సహకారంతో గొడుగు అందించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, రీజన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత రీజియన్ సెక్రటరీ వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి కట్ల సురేష్, తాడికొండ రాము, పులి కృష్ణార్జునరావ్, నాళ్ల నాగేశ్వరరావు, నంబూరు విజయ రాణి, బండారు సరిత, మిట్టపల్లి అనురాధ, గద్దె నీరజ, పదిమల పుష్పలత, గజ్జల మణి, మిట్టపల్లి వెంకటరమణ నంబూరు శ్రీనివాసరావు పెనుగొండ రిషి వర్ష, కన్యదారి హనుమాయమ్మ చెరుకూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.





# టిఎస్ఆర్టిసి ఎండికి తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించినందుకు స్వీట్ల పంపిణీ






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు 2017 సంవత్సరానికి సంబంధించి 21% పిఆర్సి ప్రకటించిన సందర్భంగా గోదావరిఖని డిపో ఆవరణలో శనివారం సాయంత్రం, డిపో మేనేజర్,ఇతర సూపర్వైజర్లు,ఉద్యోగులు స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.పిఆర్సి ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వానికి,టి.ఎస్.ఆర్.టి.సి సంస్థ యం.డి సజ్జనార్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.నాగభూషణం, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కే.గీతాకృష్ణ,అసిస్టెంట్ ఇంజనీరింగ్(మెకానికల్) శ్రీమతి యం.సంధ్యారాణి, ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు టి.కే.స్వామి, శ్రీమతి వి.ఇందిరా దేవి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణకు సహకరించిన పుణ్య దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు...!

**- మన చారిటబుల్ ట్రస్టేవే మా లక్ష్యం.. సేవే మా భాగ్యం..**
**- మూడు రోజుల మహాశివరాత్రి అన్న ప్రసాద వితరణ ఒక్క మహాయజ్ఞం.**




**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చ్ - 09 (అక్షరం న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దాదాపు 20 వేల నుండి 25 వేల మంది భక్త జన బృందానికి రుచికరమైన భోజనంతో స్వీట్ మరియు నాలుగు రకాల అల్పాహారం అందిద్దామని ట్రస్ట్ తరుపున అడగ్గానే దాతలు స్పందించి విరాళాలాలు అందించారు. ఇట్టి అన్న ప్రసాద వితరణ వంటకాల వంటశాల ప్రాంగణం చూసిన దాతలు మరియు వేలాది మంది భక్తులు ఇంతటి గొప్ప కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం అని అభినందించడం మాకు చాలా సంతోషాన్ని నింపింది ఇంతటి బృహత్తర కార్యక్రమానికి మాకు వెన్నంటి ఉండి సహకారం అందించిన దాతలకు, కార్యక్రమం చేసుకోవడానికి లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ స్థలం రూములు కేటాయించిన దేవస్థానం వారికి మరియు తమ విలువైన సమయాన్ని వెచ్చించి ఉదయం నుండి రాత్రి వరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ట్రస్ట్ సభ్యులకు దాతలకు శ్రేయోభిలాషులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## యువ వ్యాపారి నేత్రదానం..!

**-మరణలోనూ మరో ఇద్దరికి వెలుగులు**
**-అభినందించిన లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** గోదావరిఖనిలోని చంద్రశేఖర్ నగర్ కు చెందిన కోరే సదానందం(48) అనే యువ మెడికల్ వ్యాపారి శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానిక కళ్యాణ్ నగర్ లో సదానందం మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు. మృతుని నేత్రాలను దానం చేయడం ద్వారా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ప్రతినిధి, సీనియర్ మెడికల్ వ్యాపారి లక్కం భిక్షపతి అవగాహన కల్పించారు. దుఃఖంలో కూడా సమాజ హితం కోసం సదానందం నేత్రాలను దానం చేయడానికి తండ్రి ఓదెలు, భార్య రమ్య, కూతురు రోషిని, కుమారుడు రోషన్ ముందుకు వచ్చారు. టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సేకరించిన నేత్రలాను హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలించారు. మృతునికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు కే.రాజేందర్, బెనిగోపాల్ త్రివేది, సుదశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి నివాళులర్పించారు. నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, చంద్రమౌళి, కవిత, కే. ఎస్.వాసు, భీష్మాచారి, అన్నపూర్ణ, చంద్రశేఖర్,శారదా,శశికళ తదితరులు అభినందించారు.

## పులికల్ ప్రీమియర్ లీగ్ కబడ్డీ సీజన్ -2 ప్రారంభోత్సవంలో పాల్గొన్న అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి09/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శనివారం జోగుళాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం పులికల్ గ్రామం లో మహా శివరాత్రి సందర్భంగా ప్రీమియర్ లీగ్ కబడ్డీ సీజన్ -2 అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిన్న హనుమంతు,బింగ్గిదొడ్డి ఎంపీటీసీ చిన్న రాములు,మెడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్,పులికల్ గోవర్ధన్,కిషోర్,బైనపల్లి నూరు అహ్మద్ సంకాపురం తిమ్మప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శివ కేశవాలయంలో అలరించిన రమేష్ బృందం కచేరి

**- భక్తులను అలరించిన రమేష్ బృందం కచేరి**



**చొప్పదండి/ కరీంనగర్,మార్చి 09 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని శివకేశవాలయంలో శుక్రవారం రోజున శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం అయిదు గంటల నుంచే భక్తులు శివాలయం కి రావటం జరిగింది. సాయంత్రం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కచేరి భక్తులను ఆకట్టుకున్నది. ఈ యొక్క కచేరి సాయంత్రం నుంచి రాత్రి వరకు సాగింది. ఈ యొక్క కచే౹ిలో రమేష్ తో పాటు, రమేష్ బృందం లోని సభ్యులు పాడిన భక్తి గేయాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీరు పాడిన భక్తి పాటలు, గేయాలు ఏంతో మధురంగా వున్నాయి.

## మహిళలకు పోటీలు..



**రామగిరి/ పెద్దపల్లి/మార్చి 9/అక్షరం న్యూస్:** సెంటినరికాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం-కరీంనగర్ జాతీయ యువజన వాలంటీర్ కన్నూరి అనిల్ ఆధ్వర్యంలో మహిళలకు నారీ శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్నూరి అనిల్ మాట్లాడుతూ మహిళా శక్తివంతురాలుగా అయినప్పుడే దేశం శక్తివంతమవుతుందనే ఉద్దేశ్యంతో నెహ్రు యువకేంద్రం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో 100 మీటర్ల పరుగు పందెంలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ మహిళకి వాలంటీర్ అనిల్ కృతజ్ఞతలు తెలియజేసారు.

